ఓజుబంద గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం

విశాలాంధ్ర - గంగవరం : శనివారం నాడు గంగవరం మండలంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన ప్రభుత్వం మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ నిలుపుదల కొరకు కోటి సంతకాల సేకరణలో భాగంగా ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ భాస్కర్ (బాబు)మరియు రంప చోడవరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నాగులపల్లి ధనలక్ష్మి ఆదేశాల మేరకు గంగవరం మండలం జియ్యంపాలెం గ్రామం మరియు జగ్గంపాలెం పంచాయతీ ఓజుబంద గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ రామ తులసి, కో ఆప్షన్ మెంబర్ కల్లెం ప్రభాకర్, సర్పంచ్‌లు చోడి బుల్లాబ్బాయి దొర, బల్లెం శివ, మరిదమ్మ, కామరాజు, మండల ఇంచార్జి రఘు, మండల కమిటీ ఓజుబంద శ్రీను, చక్రి, బాబ్జి, రాధాకృష్ణ, సత్యవతి, కంగల వెంకట రావు, సతీష్, రమేష్, జడేరు శివ, బాబి, గిరి, బాపన్న, చంద్రరావు, గోపాల్ పాల్గొన్నారు.

నైపుణ్య శిక్షణ తరగతులను యువతులు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - చింతపల్లి : నైపుణ్య శిక్షణలను సద్వినియోగం చేసుకొని యువతులు వారు ఎంచుకున్న రంగాలలో రాణించాలని ఎంపీడీవో సీతామహాలక్ష్మి అన్నారు. స్థానిక వాసవ్య మహిళా మండలి ప్రాజెక్ట్ డైరెక్టర్ సునీత ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన సోలార్ టెక్నీషియన్ శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని శ్రీదేవితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఆమె లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వాసవ్య మహిళా మండలి చేపడుతున్న ఈ శిక్షణా కార్యక్రమాన్ని యువతులు సద్వినియోగం చేసుకుని నైపుణ్యాలను అభ్యసించడం ద్వారా జీవితంలో ఎదగాలని సూచించారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని శ్రీదేవి మాట్లాడుతూ నైపుణ్య శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకుంటే యువతులు ఎక్కడైనా నిలదొక్కుకోగలరన్నారు. ఈ శిక్షణల ద్వారా కుటుంబాల ఆర్థిక సాధికారతకు తోడ్పడుతుందన్నారు. వాసవ్య మహిళా మండలి ప్రాజెక్ట్ డైరెక్టర్ సునీత రాణి మాట్లాడుతూ ఈ శిక్షణ 10 రోజులపాటు జరుగుతుందని, శిక్షణ పూర్తి చేసుకున్న వెంటనే ప్లేస్‌మెంట్ అవకాశాలు కల్పించేందుకు సంస్థ కట్టుబడి ఉందని తెలిపారు. సోలారీస్ ఇన్నా ఎనర్జీ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు టీ వీ సాయి ఫణి కుమార్ మాట్లాడుతూ శిక్షణ పూర్తయ్యాక ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రతి యువతి నిజమైన నైపుణ్యం సంపాదించాలన్నారు. ఎస్ ఎనర్జీ సొల్యూషన్ వ్యవస్థాపకుడు సత్య శేఖర్ మాట్లాడుతూ క్రమశిక్షణతో నైపుణ్యాలను అభ్యసించి అనుభవం పెంచుకుంటే అనేక ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఈ సందర్భంగా యువతకు వారు సూచించారు. ఈ కార్యక్రమానికి 70 మంది నిరుద్యోగ యువతులు హాజరయ్యారు. వీరందరికీ ఈనెల 08 నుండి 10 రోజులపాటు సోలార్ టెక్నీషియన్ శిక్షణ అందించ బడనుందన్నారు. కార్యక్రమంలో వాసవ్య మహిళా మండలి సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

రక్తదానం చెయ్యడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

విశాలాంధ్ర - జికె విధి : గూడెం కొత్త వీధి మండలం రింతాడ ప్రభుత్వ ఉన్నత బాలికల ఆశ్రమం పాఠశాల ఆవరణలో మన్యపుత్ర యువజన సంఘం ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదానం కార్యక్రమంలో పాల్గొని వైసిపి ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు కంకిపాటి నారాయణ రావు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కి రక్తదానం చేశారు. అలాగే రక్తం ఇవ్వడం వలన సంతోషంగా ఉందని ఆయన అన్నారు .రక్తదానం చేసిన యువతకు రెడ్ క్రాస్ సొసైటీ బృందం వారిని అభినందించారు. ఒక ప్రశంస పత్రం కూడా అందజేశారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వర్ధంతిని పురస్కరించుకొని కాంస్య విగ్రహానికి ఘన నివాళులర్పించిన ఉపాధ్యాయులు

విశాలాంధ్ర - అనంతగిరి : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వర్ధంతిని పురస్కరించుకొని ఏజెన్సీ ముఖద్వారం చిలకల గడ్డలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు నారాజి మల్లేశ్వరరావు అధ్యక్షతన అంబేద్కర్ కాశ్య విగ్రహానికి పూలమాలలు అంజలి ఘటించారు. ఈ సందర్భంగా చిలకల గడ్డ ఆశ్రం పాఠశాల ప్రధానో పాధ్యాయులు సుబ్లరీ సైమన్ వ్యాయామ ఉపాధ్యాయుడు చెట్టి లక్ష్మణ్ యుటిఎఫ్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు శెట్టి రాంబాబు చిలకలగడ్డ ఆశ్రమం పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల సాధనకు అనుగుణంగా అందరం కలిసి నడుద్దామని అంబేద్కర్ రాజ్యాంగంలో సూచించినటువంటి మన హక్కులను చట్టాలను కాపాడుకుందామని చిలకల గడ్డ ఆశ్రం పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మాట్లాడుతూఅంబేద్కర్ ఆశయాల సాధనకు అనుగుణంగా అందరం నడుద్దామని! బడుగు బలహీన వర్గాల ఉన్నతికి కృషి చేసిన అంబేద్కర్ భారతదేశంలో మళ్లీ పుట్టాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జోహార్ జోహార్ అంబేద్కర్ జోహార్ జోహార్ అనే నినాదాలతో సాధిద్దాం సాధిద్దాం అంబేద్కర్ ఆశయాలను సాధిద్దాం అంటూ నినాదించారు. ఈ కార్యక్రమంలో జోహార్ జోహార్ అంబేద్కర్ జోహార్ జోహార్ సాధిద్దాం సాధిద్దాం అంబేద్కర్ ఆశయాలను సాధిద్దాం అంటూ నినాదాలు చేశారు.

అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పది

విశాలాంధ్ర - జికె వీధి : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా రింతాడ మన్యం పుత్ర యువజన సంఘం అఖిలభారత శరీర అవయవ దాతల సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరలో పాల్గొన్న జనసేన ప్రధాన కార్యదర్శి గబులంగి గణేష్ రక్తదానం చేశారు. ఆయన మాట్లాడుతూ రక్తాన్ని తయారు చేయలేము ఆసుపత్రులలో తరచు రక్తం కొరతను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ప్రశావాలు ప్రమాదాలు క్యాన్సర్ రోగులకు అవసరమన్నారు. ఒక దాత రక్తం నలుగురి పేషెంట్లకు జీవం ఇవ్వగలదు ఇది సామాజిక బాధ్యత అని తెలియజేశారు. రక్తదానం చేసిన యువతకు రెడ్డి క్రాస్ సొసైటీ బృందం వారిని అభినందించారు.

స్నేహమంటే ఇదేరా.... ముంజపు శ్రీహరికి రూ.26000 ఆర్థిక సాయం

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రంలోని వడ్డిగూడెం గ్రామానికి చెందిన ముంజపు శ్రీహరికి బ్రెయిన్ స్ట్రోక్ రావడం అనారోగ్యానికి గురైన విషయం విధితమే ఇది తెలుసుకున్న జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో 2005 పదో తరగతి చదువు కున్న బ్యాచ్ శనివారం ముంజపు శ్రీహరి నీ స్నేహితులు, పరామర్శించి 26000 వేలు పండ్లు ఆర్థిక సహాయం కుటుంబ సభ్యుల మధ్యలో అందించటం జరిగింది. కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో స్నేహితులు కోట్ల అప్పాజీ, ముంజపు నాగేశ్వరావు, ముత్యాల నాగరాజు, నందివాడ రామకృష్ణ, ముత్యాల నాగమణి, కోట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

ఓటు అనే ఆయుధాన్ని ప్రజల చేతికి అందించిన దార్శనికుడు అంబేద్కర్

విశాలాంధ్ర - చింతూరు : భారత రాజ్యాంగ నిర్మాత,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా:బీఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు చింతూరులో డా:బీఆర్ అంబేద్కర్ దళిత కుటుంబ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూల దండలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం సంఘం సలహాదారులు లాడే శ్రీనివాసరావు మాట్లాడుతూ డా:బీఆర్ అంబేద్కర్ అంటే కేవలం ఏ ఒక్క సామాజిక వర్గానికో చెందిన వారు కాదని, అన్ని వర్గాల వారికీ వారి ఆర్థిక స్థితి గతులను బట్టి రిజర్వేషన్లు కల్పించిన మహానుభావుడు అని కొనియాడారు. అదేవిధంగా ప్రతీ పౌరుడికి ఓటు అనే ఆయుధాన్ని ఇచ్చిన మహనీయుడని, మహాత్మా గాంధీ ఓటు హక్కు కేవలం పన్నులు ఎవరైతే కడతారో వారికీ మాత్రమే ఇవ్వాలని, జవహర్ లాల్ నెహ్రూ వంద ఎకరాల భూములు కలవారికి,రాజుల కుటుంబాల ప్రజలకి ఇవ్వాలని చెప్పగా డా .బీఆర్ అంబేద్కర్ మాత్రం కులమత బేధాలు చూడకుండా 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికి ఇవ్వాలని గొంతెత్తి చాటి చెప్పడంతోనే ఓటు అనే ఆయుధం మన చేతికి వచ్చిందని తెలిపారు. తదనంతరం సంఘ ప్రధాన కార్యదర్శి ఇంటి సుదర్శన్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ యొక్క ఆశయాలను ముందుకు తీసుకోని వెళ్లే వారసులుగా ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు మాజీ అధ్యక్షులు మళ్లెం నాగేంద్ర, సలహా దారులు హరవింద్ బాబు,చదలవాడ కృపాకర్,అంబేద్కర వాది మాధుసూదన్, సంఘ ఉపాధ్యక్షులు నక్కా రజనీ కుమార్, గుబ్బల ఆనంద్, కొట్టె సురేష్, కిరణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక అవసరాల పిల్లల పట్ల శ్రద్ధ

విశాలాంధ్ర- డుంబ్రిగుడ : ప్రత్యేక అవసరాలను కలిగిన దివ్యాంగ చిన్నారులకు ఇంట్లోనే విద్యాభివృద్ధికి కృషి చేయాలని సమగ్ర శిక్ష జిల్లా ఐఈ సమన్వయకర్త భాస్కరరావు అన్నారు. తూటంగి పంచాయతీ గేదలబందలో ప్రత్యేక అవసరాలు కలిగిన దివ్యాంగ చిన్నారుల ఇంటింటికెళ్లి వారి అభివృద్ధిని పరీక్షించారు. చిన్నారుల యోగక్షేమాలను తల్లిదండ్రులతో అడిగి తెలుసుకున్నారు. ఇళ్లల్లో ఉండే ప్రత్యేక అవసరాలను కలిగిన దివ్యాంగ చిన్నారుల ప్రగతికి ఎప్పటికప్పుడు పరిరక్షిస్తూ వారిలో నూతనోత్సవం తీసుకొచ్చేలా సిబ్బంది చూడాలని ఆయన ఆదేశించారు ఐఈఆర్టీ ప్రత్యేక అధికారి కిరణ్ పాల్గొన్నారు.

డ్రైనేజీ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

విశాలాంధ్ర - అరకులోయ : అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండలం పద్మాపురం గ్రామంలో శనివారం అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం డ్రైనేజీ నిర్మాణ పనులుకు శంకుస్థాపన చేశారు. మూడు లక్షల 50 వేల రూపాయలతో 50 మీటర్ల పొడవున జరిగే డ్రైనేజీ పనులకు ఆయన కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడుతూ పద్మాపురం గ్రామంలో డ్రైనేజీ నిర్మాణము పూర్తి అయితే గ్రామ ప్రజలకు బురద కష్టాలు తీరు తాయని అన్నారు.అంతే కాకుండా ప్రజలకూ అనారోగ్య సమస్యల నుంచి ఉపశమనం కలుగుతుంది అని ఆయన అన్నారు. డ్రైనేజీ మంజూరు కోసం కృషి చేసిన స్థానిక ప్రజా ప్రతినిధులును ఆయన ప్రత్యేకంగ అభినందించారు. డ్రైనేజీ నిర్మాణం నాణ్యతగా జరిగేలా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ శెట్టి రోషిని, వైసిపి యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేగం చాణిక్య,అరకులోయ మండల పార్టీ అధ్యక్షుడు స్వాబి రామ్మూర్తి, ఉమ్మడి విశాఖ జిల్లా వైసీపీఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు అశోక్, అరకులోయ మండల వైస్ ఎంపీపీ కిలో రామన్న, వైసీపీ నేతలు ఓలేసి రాజకుమార్, అర్జున్, కిలో జగన్, గరం పూర్ణ పాల్గొన్నారు.

ఎంఈఓ తాతబ్బాయి దొరకు సంతాప సభ

విశాలాంధ్ర - వై.రామవరం : వై.రామవరం ఎంఇఓ గా పని చేసి గతనెల 6న రోడ్డు ప్రమాదం లో మంˇణించిన కె.తాతబ్బాయి దొరకు శనివారం వై.రామవరం మండల ఉపాధ్యాయులు సంతాప సభ నిర్వహించారు.ఏజెన్సీ డి ఈ ఓ మల్లేశ్వరరావు ముక్య అతి ధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యా యు లంతా ఆయన కుటుంబానికి రూ.లక్షా తొమ్మిది వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. కార్యక్రమం లో ఎంఇఓ జోగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సౌకర్యాలు సమకూరితే మరింత మెరుగైన వైద్య సేవలు అందించవచ్చు

విశాలాంధ్ర - చింతపల్లి : ఓఎన్‌జీసీ ఆధ్వర్యంలో 20 ఆక్సిజన్ కాన్సంట్రేటర్స్, 40 ఆక్సిజన్ సిలిండర్లు అందజేయడం అభినందనీయమని ఆసుపత్రుల జిల్లా సమన్వయ అధికారిని డాక్టర్ ఎం నీలవేణి అన్నారు. రాజ మండ్రికి చెందిన ఓఎన్‌జీ సీడిసిఎంఓ, (మెడికల్ ఇంచార్జ్) డాక్టర్ వై రామ్మోహన్ పెద్ద మనసుతో స్థానిక ఏరియా ఆసుపత్రికి 20 ఆక్సిజన్ కాన్సెంట్రేట్ లు, 40 ఆక్సిజన్ సిలిండర్లు విరాళంగా అందించిన నేపథ్యంలో ఆమె మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు చేయడం ద్వారా పదిమందికి ఉపయోగపడ్డామనే ఆత్మసంతృప్తి ఉంటుందన్నారు. ఇటువంటి సౌకర్యాలు సమకూరడం వలన రోగులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు వైద్యులకు వెసులుబాటు కలుగుతుందని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆక్సిజన్ కాన్సెంట్రేటర్‌లు, ఆక్సిజన్ సిలిండర్లు అందజేసిన రాజమండ్రికి చెందిన ఓఎన్‌జిసిడి సిఎంఓ డాక్టర్ వై.రామ్మోహన్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ఉన్న పాడేరు, తాజంగి మరియు కేజీహెచ్ వంటి కొన్ని ఆసుపత్రులకు 200 ఆక్సిజన్ సిలిండర్లు, 200 ఆక్సిజన్ కాన్సంట్రేటర్స్ విరాళంగా అందించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.రమేష్, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఓఎన్ జీసీహెచ్ఆర్ అంబటి యశ్వంత్, స్థానిక ఏరియా ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాఫీ పండ్ల రకాలను బట్టి గ్రేడ్ నిర్ధారించాలి

విశాలాంధ్ర - చింతపల్లి : కాఫీ పండ్ల రకాలను బట్టి గ్రేడ్లు నిర్ధారించాలని పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిని తిరుమణి శ్రీ పూజ అధికారులను ఆదేశించారు. చింతపల్లి ఎకో పల్పి%శీ%గ్ యూనిట్ ను సందర్శించిన ఆమె కాఫీ వండ్లను, పార్చమెంట్లు, డ్రాయింగ్ యార్డ్స్ పరిశీలించారు. పండ్ల గ్రేడ్ల ప్రకారం పార్చ్మెంట్ మరియు డ్రాయింగ్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అరకు కాఫీకి అత్యున్నత ప్రాధాన్యత ఉందని, దానికి తగి నట్లుగా రైతులు కష్టపడి లాభాలు అర్జించాలని సూచించారు. ప్రభుత్వం తరపున ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ కాఫీ ఏడిజి అప్పల నాయుడు, మాక్స్ ప్రెసిడెంట్, మ్యాక్స్ కోశాధికారి, బోర్డు మెంబర్స్, కాఫీ సిబ్బంది, పెదబయలు ఎఫ్‌సిఎస్, లైజన్ వర్కర్స్ పాల్గొన్నారు.

మన్య పుత్ర యువజన సంఘం ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ మెగా రక్తదానం శిబిరం విజయవంతం

విశాలాంధ్ర - జీకే విధి : గూడెం కొత్త వీధి మండలం రింతాడ ప్రభుత్వ ఉన్నత బాలికల ఆశ్రమ పాఠశాల ఆభరణంలో మన్యపుత్ర యువజన సంఘం ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో రక్తదాన శిబిరం నిర్వహించారు. వన్యపుత్ర యువజన సంఘం నాయకులు సోమేశ్, రాజేష్ ప్రత్యేక చొప్ప తీసుకొని ఐదవ సారి రక్తదానం నిర్వహించడం విశేషం.. సమాజ శ్రేయస్సు కోసం ప్రాణాలను కాపాడేందుకు మన్యపుత్ర యువజన సేవా సంఘం ఎనలేని కృషి చేస్తున్నారని స్థానికులు కొనియాడారు. ఇండియన్ సొసైటీ ద్వారా తమ వంతు సేవ దృక్పదాన్ని చాటి చెప్పారు. ఆ ప్రాంతం యువకులు ఉత్సాహంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో 32 యూనిట్లు రక్తాన్ని సేకరించి రెడ్ క్రాస్ సొసైటీకి సోమేశ్,రాజేష్ అందజేశారు. రెడ్ క్రాస్ సొసైటీ బృందం వారిని అభినందించారు. అంతకుముందు రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ గంగరాజు సభ్యులు ప్రసాద్ నాయుడు విద్యార్థుల భవిష్యత్తును ఉద్దేశించి పాఠశాల విద్యార్థులతో మాట్లాడారు. బాల్యవివాహాల జోలికి పోవద్దని విద్యను మధ్యలో వదిలేయవద్దని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. గిరిజన ప్రాంతంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ విశేష సేవలు అందిస్తుందని అన్నారు. జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశాలతో జిల్లా వ్యవస్థ ఇండియన్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామని ప్రజలందరూ తమకు సహకారం అందించాలని కోరారు. 2025 సంవత్సరంలో నేటికీ 1000 యూనిట్లు రక్తాన్ని సేకరించి గిరిజన రోగులకు అందిస్తున్నామని అన్నారు. ఈ రక్త దాన సేవలు చేసేందుకు జిల్లా కలెక్టర్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు ఏఎస్ దినేష్ కుమార్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హేమలత సిబ్బంది ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు ప్రజా సంఘాలు తమకేంతగానో సహాయ సహకారాలు అందిస్తున్నారని అన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ బలోపేతానికి ప్రజలందరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి, మండల రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ దుమంతి సత్యనారాయణ,డాక్టర్ రాఘవేంద్ర పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుమిత్ర లైఫ్ మెంబర్స్ లోహితస్, మణి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి



విశాలాంధ్ర - హుకుంపేట : రైతులు పండిచే ప్రతి పంటకు సరైన గిట్టు బాటు ధరలు లేక పోవటంతో తీవ్ర ఆవేదనలు పడుతునారు, మండ లంలోని శనివారం సంతలోని రైత లు రాజీమ చిక్కుల్లు గత రెండు వారలో కిలో 200 పైగా ఉండిది ఈ వారం 90 నుంచి 100 ఎర్ర దుంప లు బస్తా 15వందలు గత నెలా కోనుగోలు చేస్తే ఈ రెండు వారలు 7వందలు కు బస్తా పలు కుతుంది. నాగలీ దుంప కిలో గతవారం 30 రూపాలు ఉంటే ఈ వారం 10 రూపాయలు, బోస్తురి పికాలు కిలో గతనెలా 200 వంద లుపైన ఈనెల 90నుంచి 100 ప్రతి సంతలోని రోజు రోజుకు రైతు పండించిన పంటలకు ధరలు తగ్గిపోవటంతో ఆర్థికంగా నష్టపోతున్నామని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పండించిన రైతులకు సరైన ధర ప్రకటించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు కోరుతున్నారు.

గోదావరిలో మత్స్య సంపద గిరిజనులుకే చెందాలి

విశాలాంధ్ర - దేవీపట్నం : మండలంలో అంగుళూరు మొదలుకొని కొండమొదలు పై వరకు విస్తరించి ఉన్న గోదావరి పరివాహక ప్రాంతం ఒకప్పుడు మత్స్య సంపదలో గిరిజనులకు జీవనోపాధి. ఎక్కువ మంది గిరిజనులు గోదావరి పైనే ఆధారపడి జీవించేవారు. గతంలో మత్స్య శాఖ ద్వారా గిరిజనులకు నాటు పడవలు వలలు ఇవ్వడమే కాకుండా ఫిషరీస్ సొసైటీ ఏర్పాటు చేసి చేపల వేటలో గిరిజనులకు హక్కు కల్పించి జీవానాధారం ప్రభుత్వం చూసేది. పోలవరం పుణ్యమా అంటూ పునరావాసం కు వచ్చిన మత్స్య కారులకు గోదావరిపై వేటాడుకొనే హక్కులకు దూరమయ్యారు. ఎక్కడ ఎక్కడ నుంచో వచ్చి ఇక్కడ పైరవీలు చేస్తూ స్థానిక మత్స్య కారులకు గోదావరిపై ఆధార పడ్డ గిరిజనుల నోట్లో బెద్ద గొడు తున్నారు. గత సంవత్సరం విశాఖ జిల్లా నుంచి వచ్చిన కొందరు జాలరులు ఇక్కడ గిరిజనులను కాదని రాజకీయ ప్రమేయం తో యదేచ్ఛగా గోదావరిలో వేటాడిన సంఘటన చూసాము. చాలా అవినీతి ఆరోపణలు పెద్దలు మీద విన్పించాయి కూడా. నేటికీ పోశమ్మగండి కేంద్రంగా జాళారులు చేపలు వేట కొంత మంది రాజకీయ నాయకులు కనుసన్నల్లో యదేచ్ఛగా సాగుతున్నట్టు సమాచారం. గుట్టు చప్పుడు కాకుండా జరుగుతున్నా ఈ వ్యవహారం లో తలో పాపం తలో కాస్త అన్న చందంగా మారింది. పునరావాసం కు రాక మునుపు గోదావరినే నమ్ముకుని బతికిన మత్స్య కారులు దూరం భారమైన కారణగా జీవానాధారం అయినా వేటకే దూరమైనా పరిస్థితి. ప్రస్తుతం వేటను క్రమభద్దీకరించి చేపలు పట్టుకొనే హక్కును గిరిజనులకే కల్పించి ఎన్నో ఏండ్లుగా గోదావరి గిరి పుత్రులకు జీవనధారం కల్పించాలని కోరుతున్నారు.

బోర్ వెల్‌లను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - చింతపల్లి : నీటి సమస్య పరిష్కారానికి వేయ తలపెట్టిన బోర్ వెల్ ను సద్వినియోగం చేసుకోవాలని బలపం వంచాయతీ సర్పంచ్ కొర్ర రమేష్ నాయుడు అన్నారు. పంచాయతీ పరిధి లోని ఇటుక బెండలు, తూరుమామిడి గ్రామాల్లో ఆయా గ్రామస్తులతో కలిసి బోర్ వెల్ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి సమస్య పరిష్కారానికి బోర్ ఈ కార్యక్రమానికి గ్రామ మాజీ వాలంటరీ కోరాబు బాబురావు, నాగరాజు, జానూబాబు, వైకాపా నాయకుడు పంచాయితీ అధ్యక్షులు కొర్ర.కోటిబాబు, బోనంగి. నాగేష్, కొర్ర శ్రీనివాస్ గ్రామ పెద్దలు పాతూను రామలింగం, వంతల సత్తిబాబు, సింహాచలం, కిరణ్, దానియేలు, వెచ్చింగి లక్షణ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాంత్ కుటుంబానికి సంతాపం తెలిపిన మాజీ ఎమ్మెల్యేలు

విశాలాంధ్ర - వై.రామవరం : వై.రామవరంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు,మాజీ ఎంపీపీ గొర్లె శ్రీకాంత్ ఇంట్లో శనివారం జరిగిన శ్రీకాంత్ మాతృమూర్తి గొర్లె లీలావతి దశ దిన కార్యక్రమానికి రంపచోడవరం మాజీ ఎమ్మెల్యేలు వంతల రాజేశ్వరి, చిన్నం బాబూ రమేశ్ ఇతర టీడీపీ నేతలు హాజరై సంతాపం తెలియజేశారు. అలాగే పలు గ్రామాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.

దస్త్రాలు లేకపోతే చర్యలు

విశాలాంధ్ర - డుంబ్రిగుడ : ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేక వ్యవహరించి దస్త్రాలు లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పదని ఎస్సై పాపి నాయుడు హెచ్చరించారు. మండల కేంద్రంలోని జాతీయ రహదారిలో చాపరాయిలో వాహన తనిఖీలను చేపట్టారు. వాహనదారులకు తప్పనిసరిగా రికార్డులు కలిగి ఉండాలన్నారు మితిమీరి ప్రయాణికులను ఎక్కిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. శిరస్త్రాణం ధరించని వారికి అపరాధ రుసుములను విధించడం జరిగిందని ఆయన తెలిపారుపోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

యండపల్లి గురుకుల పాఠశాలను సందర్శించిన ఎస్టీ కమిషన్ సభ్యుడు సాయిరాం

విశాలాంధ్ర - అరకులోయ : అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండలం యండపల్లి వలస గ్రామంలో బాలికల గురుకుల పాఠశాలను రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు కిల్లో సాయిరాం శనివారం ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులకు మధ్యాహ్నం అందిస్తున్న మెనూ ఆహార నాణ్యతను అలాగే వంట గదిలో సరుకులను,ఇతరాత్రా వాటిని పరిశీలించారు.ప్రతిరోజు సక్రమమైన మెనూ అమలు చేయాలని,మెను అమలలో నిర్లక్ష్యం వహిస్తే ఊరుకోబోమని పాఠశాల యజమాన్యానికి తెలియజేశారు. అనంతరం విద్యార్థుల తరగతి గదులకు చేరుకొని విద్యార్థుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులంతా బాగా చదువుకోవాలని, చదివే మనకు ఆయుధమని ఆయన విద్యార్థులను చైతన్య పరిచారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కాసేపు సంభాషించారు. పాఠశాలలో పని చేస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బంది తమ సమస్యలను ఎస్టీ కమిషన్ సభ్యుడు సాయిరాం దృష్టికి తీసుకువెళ్లగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు,మాజీ సర్పంచ్ వంతల పూర్ణ, పాఠశాల ఉపాధ్యాయులు, బోధ నేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

విశాలాంధ్ర - చింతూరు : బాల్య వివాహాలు చేయటం చట్టరీత్య నేరమని చింతూరు ఎస్సై పి.రమేష్ పేర్కొన్నారు. బాల్య వివాహ నిరోధక కమిటీ సమావేశం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా ఎస్సై పాల్గొని ప్రసంగించారు. బాలల హక్కులు చట్టాల గురించి వివరించారు. మండల, గ్రామస్థాయి బాల్య వివాహ నిరోధక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జీఓ ఎంఎస్ నెంబర్ 1 మరియు జీవో ఎంఎస్ నెంబర్ 31 కోసం అవగాహన కల్పించారు.

చింతలవీధి హైవేపై ఆటో బైక్ ఢీ.. ఇద్దరి పరిస్థితి విషమం

విశాలాంధ్ర - పాడేరు న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పరిధిలో గల చింతలవీధి 516 హైవే పై తరచూ ప్రమాదాలకు నిలయంగా మారింది అనడంలో ఎటువంటి సందేహమే లేదు. ఇప్పటికే ఐటిడిఎ పెట్రోల్ బంక్ మొదలుకొని వై జంక్షన్ వరకు అనేక ప్రమాదాలు జరిగింది. ఆ ప్రమాదాల్లో ఏ ఒక్కరు కూడా బ్రతికి బట్ట కట్టినా దాఖలాలు లేదు. పెట్రోల్ బంకు మొదలుకొని వై జంక్షన్ వరకు వెళ్ళాలంటేవాహన దారులు ఒక వైపు, పాదచారులు మరో వైపు బెంబేలెత్తి పోతున్నా పరిస్థితి నెలకొంది. ఇంత జరుగుతున్న కనీసం హైవే 516%జు% ఆధారిటి అధికారులు గాని, పోలీసు శాఖ వారు గాని స్పందిస్తూ చింతలవీధి హైవే పై ఎక్కడ కూడా హెచ్చరిక బోర్డు లు కూడా పెట్టకుండా చోద్యం చూస్తున్న పరిస్థితి. ఆ ప్రాంతమంతా రెడ్ జోన్ క్రింద ప్రకటన చేస్తూ హెచ్చరిక బోర్డు వేయాల్సి ఉంది. కాని నిమ్మకు నీరెత్తినట్లు వ్యహరిస్తూ ఉన్నందు వల్ల ఇటువంటి సంఘటనలు పునరావృతం జరుగుతూనే ఉంది. ఇది లేకే శనివారం సాయంత్రం కూడా ఆటో బైక్స్ ' ఢీ కొన్న సంఘటనలో ఇద్దరి పరిస్థితి విషమం మారింది, కొంతమంది తీవ్ర గాయాలతో బయట పడ్డారు. కాగా ఆ ఇద్దరి పరిస్థితి చాలా విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించచారు. అంటే పొరపాటున వారికి కూడా జరగరానిది జరగవచ్చు అంటూ పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటన జరిగినా వెంటనే 108 వాహనం హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను పాడేరు జిజిహెచ్ ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందిస్తున్నారు. కాగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. చేతులు కాలేక గుడ్డలు వెతికినట్లు అంత జరిగిపోయే పోలీసులు రంగ ప్రవేశం చేస్తూ హడావిడి చేస్తు అంగము చేయడంపై పోలీసుల పని తీరుపై స్థానికులు మండి పడుతున్నారు. ఇప్పటికైనా అటు హైవే 516 అదికార్లు గాని, పోలీసులు గానీ స్పందించి హెచ్చరిక బోర్డు వేసి, రెడ్‌జోన్‌గా ప్రకటిస్తూ ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటారో లేదో వేచిఉండాల్సి ఉంది.

ఎఫ్‌పీఓ నుండి 20 మంది రైతులకు శిక్షణ

విశాలాంధ్ర - జిమాదుగుల : శ్రీ మత్స్యదేవత ఎఫ్‌పీఓ నుండి 20 మంది రైతులకు ఐఐఎంఆర్ సాకారంతో చిరుధాన్యాలు అయినా సామలు జొన్న సుడులులతో ఆర్గానిక్ పద్ధతిలో తినునుబండారాలను తయారు చేయడం పై శనివారం నాడు తాజంగిలో శిక్షణ తరగతులు నిర్వహించినట్లు సీఈఓ హనుమంతరావు అన్నారు. ఈ కార్యక్రమమునకు ఐఐఎంఆర్‌నుండి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ రఫీ మాట్లాడుతూ జీవవైవిధ్య పరిరక్షణ, పోషకాహార విలువలతో కూడిన చిరుధాన్యాల ఉత్పత్తులు, ప్రాసెసింగ్ మరియు మార్కెటింగ్ లాంటి అంశాలపై, వ్యవసాయ అవకాశాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా రూపొందించబడింది. ఐఐఎంఆర్ ద్వారా ఏర్పరచబడిన రైతు సంఘాలు అనగా ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, మరియు ఒడిస్సా రాష్ట్రాలలలో కూడా ఆర్గానిక్ పద్ధతి పూర్తిగా అమలవుతుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. రైతులకు ఉపయోగపడే వివిధ చిరుధాన్యాల వంగడాల గురించి పద్ధతులు ఆయన వివరించారు. చిరుధాన్యాలూతో రైతులు చేసిన వంటకాలును కించారు. గతంలో పెద్దలు ఈ విధమైన ఆర్గానిక్ ఫుడ్ తిని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేవారని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

మాజీ సైనికుల పట్ల విధేయత చూపటం సామాజిక బాధ్యత

విశాలాంధ్ర - బెలగాం : భారత సైనిక దళాలు ఎంతో త్యాగనిరతి, ధైర్య సాహసాలు ప్రదర్శించి దేశాన్ని ఎల్లవేళలా కాపాడుతూ ఉన్నాయని అటువంటి సైనికులు, వారి వితంతువులు మాజీ సైనికుల పట్ల విధేయత చూపటం మన సమాజం భాధ్యతని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ తరపున రెవెన్యూ అధికారిణి కె. హేమలత తెలిపారు. ఎంతో మంది సైనిక సహోదరులు దేశ రక్షణ కొరకు తమ ప్రాణాలర్పించి ఉన్నారని, కావున మనమందరం వారికి ఎంతో ఋణపడి ఉన్నామని, వీరజవానుల కుటుంబాలకు చేయూతనిచ్చుటకు గాను మనం సాయుధదళాల పతాక దినోత్సవాన్ని ప్రతీ ఏడాది డిసెంబరు నెల 7వ తేదీన జరుపుకుంటున్నట్లు జిల్లాలో గల పౌరులకు, విధ్యార్థులకు, ఉద్యోగులకు మరియు వ్యాపారవేత్తలకు తెలియజేసారు. ఈ సందర్భంగా సాయుధ దళాల పతాక నిధికి విరివిగా విరాళాలను డైరెక్టర్ సైనిక వెల్ఫేర్, గవర్నమెంట్ ఆఫ్ ఏపి (ఎ.ఎఫ్.ఎఫ్.డి) 503 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతా నెంబర్. 33881128795, ఐఎఫ్ఎస్ సి కోడ్ : ఎస్.బి.ఐ.ఎన్ 0016857, లబ్బీపేట బ్రాంచ్, విజయవాడకు అందించవలసిందిగా కోరుతూ స్టిక్కర్లను కార్ ఫ్లాగ్ లను విడుదల చేశారు.

పార్వతీపురం మన్యం జిల్లాలో తనదైన శైలిలో కార్యక్రమాలను చేస్తున్న జిల్లా కలెక్టర్

ముస్తాబు కార్యక్రమాన్ని ప్రశంసించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

విశాలాంధ్ర - పార్వతీపురం : పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ గా డాక్టర్ ప్రభాకర్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత తనదైన శైలిలో కార్యక్రమాలను చేపడుతూ అందరిలో సుస్థిరస్థానాన్ని సంపాదించుకుంటున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ మరోవైపు తనదైన శైలిలో ప్రత్యేకతను సాధించకపోవడంపై దృష్టి సారించారు. దీనిలో భాగముగా ఆయన వచ్చిన తర్వాత మొదట్లో పిజిఆర్ఎస్ గ్రీవెన్స్‌కు ఎక్కువమంది వస్తున్న అంశాన్ని పరిశీలించి, ఎక్కువమంది ఫిర్యాదులు దేనిపై చేస్తున్నారో గమనించి కీలకమైన రెవెన్యూ సమస్యలు పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ గ్రీవెన్స్ ను విభజించి జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పార్వతీపురం, పాలకొండ సబ్ కలెక్టర్లు డాక్టర్ ఆర్ వైశాలి, స్వప్నిల్ జగన్నాథ్ లకు అప్పగించారు. వారితో పాటు రెండు సబ్ డివిజన్ పరిధిలో గల అన్నిమండలాల తహశీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది సోమవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో గల రెవిన్యూ క్లినిక్ వద్దనే ఉండేలా ఏర్పాటు చేయించి ప్రజల రెవిన్యూసమస్యలు పరిష్కారంపై ప్రత్యేక దృష్టిసారించారు. గ్రీవెన్స్ స్వీకారంలో కూడా శాఖలవారిగా వినతలను

తీసుకునే విధానానికి శ్రీకారం చుట్టారు.తర్వాత అంశముగా జిల్లాలో ప్రకృతివాతావరణం, ప్రకృతి అందాలను గుర్తించి నాలుగు నియోజకవర్గాల్లో కీలకమైన జలపాతాలను, తోటపల్లి పార్క్ తదితర వాటిని ప్రత్యేకంగా గుర్తించి జిల్లాలో ప్రజలందరూ మానసికముగా సంతోషంగా ఉండే విధంగా వాటిని తీర్చిదిద్దారు. ఖాళీ సమయాల్లో ఇంటిల్లపాది కుటుంబ సభ్యులు వాటిని సందర్శించే విధంగా ప్రచారాన్ని నిర్వహించారు. మూడో కార్యక్రమంగా జిల్లాలోని విద్యార్థిని విద్యార్థులు చక్కగా ఉంటే ఆరోగ్యం ఉంటుందని గుర్తించి ముస్తాబు కార్యక్రమాన్ని జిల్లా అంతట అన్ని పాఠశాలల్లో నిర్వహించే చర్యలు చేపట్టి సఫలీకృతులయ్యారు. దీని ద్వారా అన్ని పాఠశాలల్లో కళాశాలలో పిల్లలు పరిశుభ్రంగా ఉండడంతో పాటు చక్కగా తయారు కావడం గమనార్హం. శుక్రవారం నాడు పార్వతీపురం మన్యం జిల్లాలోని భామినీలో మెగా పేరెంట్స్ టీచర్ మీటింగు కార్యక్రమంలో సాక్షాత్ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ముస్తాబు కార్యక్రమాన్ని ప్రస్తావించి జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డిను అభినందించారు. అదేవిధంగా కొత్తగా పాఠశాలల్లో ప్రతీశనివారం నాడు విద్యార్థినీ విద్యార్థులు కలిసి వారికి ఎంతో ఇష్టమైన నృత్యాలు చేసే విధానానికి శ్రీకారం చుట్టారు. శనివారంనాడు సీతానగరం మండలం లోని జోగంపేట డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకులం, కేజీబీవీ, ప్రతిభకళాశాలల విద్యార్థినీ విద్యార్థులు అందరిచేత మైదానంలో డెక్ లు ఏర్పాటుచేయించి డాన్సులు చేయించి వారిలో ఆనందాన్ని కలిగించి మానసికంగా, శారీరకముగా వారంతా ఆరోగ్యంగా ఉండేందుకు మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని చెప్పడంలో అతిశయోక్తి కాదు. ఇటీవల పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన పుస్తకమహోత్సవ కార్యక్రమంలో కూడా చురుగ్గా పాల్గొని జిల్లాలోని సాహిత్యాన్ని, పుస్తక పఠనాన్ని పెంపొందించే విధముగా తనవంతు సహాయసహకారాలు అందజేస్తానని తెలియజేయడంతో సాహిత్య వేతలు సంతోషపడ్డారు. దీంతోపాటు ప్రభుత్వ ఉద్యోగులకు, పత్రికా విలేకరులకు వైద్య సేవలు అందించడంలోనూ ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లాలో విస్తృతముగా అన్ని మండలాల్లో గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ తనదైన శైలిలో పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు సకాలంలో చేరువ కావడానికి కృషి చేస్తున్నారు.

అభ్యుదయం సైకిల్ యాత్ర బలిజిపేట, సీతానగరం మండలాల్లోని పలు గ్రామాల్లో కొనసాగింపు

విశాలాంధ్ర - సీతానగరం/బలిజపేట : యువత డ్రగ్స్‌పై పోరాటంలో ముందుండి, ఆరోగ్యవంతమైన, నేరరహిత సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని, గంజాయిమరియు మాదకద్రవ్యాల నిర్మూలన లక్ష్యంగా విశాఖపట్నం రేంజ్ పరిధిలో ప్రారంభించిన అభ్యుదయం సైకిల్ యాత్ర (పాయకరావుపేట నుండి ఇచ్ఛాపురం వరకు) శుక్ర,శనివారాల్లో బలిజిపేట, సీతానగరం మండలాల్లోని పలుగ్రామాల్లో కొనసాగింది. విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపినాథ్ జట్టీ, జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి ఆదేశాలు సూచనలకను గుణంగా అభ్యుదయం సైకిల్ యాత్రకు ఈ రెండు మండలాల్లో అనూహ్య స్పందన లభించింది. విద్యార్థులు, ప్రజలతో,యువతతో కోలాటాలు, వాయిద్యాలు, తీన్మార్, డిజెల నడుమ జన సందోహం, విద్యార్థిని విద్యార్థులతో, యువకులతో కలిసి మార్గ మధ్యలో కరపత్రాలు పంచుతూ, ప్లకార్డులు చూపిస్తూ, డ్రగ్స్ పై నినాదాలు చేస్తూ యాత్ర పలు గ్రామాల్లో జరిగింది. సైకిల్ యాత్రలో పాల్గొన్న 30 మందితో వారంతా కలిసి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా, సైబర్ నేరాలు లేని జిల్లాగా

తీర్చిదిద్దాలని పిలుపు నిచ్చారు. ఆయా మండలాల్లో ఏర్పాటుచేసిన అవగాహనా సదస్సులలో బలిజిపేట,సీతానగరం ఎస్సైలు సింహాచలం, రాజేష్‌లు మాట్లాడుతూ ఈ అభ్యుదయం సైకిల్ యాత్రను విశాఖపట్నం రేంజ్ డిఐజిగోపీనాథ్ జట్టి సమాజంలో మార్పు కోసం ఒక దృఢ సంకల్పంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారని తెలిపారు. దీనిలో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి ఆదేశాలతో జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లా గా మార్చే ప్రక్రియలో అనేక అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని, యువత మత్తు పదార్థాలకు బానిసలు అయ్యి జీవితాలను నాశనం చేసుకోకూడదని తెలిపారు. మాదకద్రవ్యాల బారిన పడినవారిని శిక్షించడం మాత్రమే సరిపోదని, వారిని తిరిగి సమాజంలో నిలబెట్టేందుకు పునరావాస చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. యువత భవిష్యత్తును రక్షిస్తూ డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించుటలో అందరు తమవంతు బాధ్యతగా ముందుగు రావాలని పిలుపునిచ్చారు. గంజాయి అమ్మినా, కలిగివున్న, తరలించినా నేరమేనని, వాటికి కటిన శిక్షలు ఉంటాయని, ఎవ్వరు వాటిజోలికి పోయి జీవితం నాశనం చేసుకోకూడదని తెలిపారు. ప్రజలు,యువత, విద్యార్దులు గంజాయి మరియు ఇతర అసాంఘిక కార్యక్రమాల గురించి సమాచారం తెలిస్తే వెంటనే 1972కు, 100లేదా112కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేసారు. డ్రగ్స్ వద్దు బ్రో అనే నినాదాలు చేసి,సమావేశమైన అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు, గ్రామస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, పోలీస్ సిబ్బంది, మహిళా పోలీసులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని సైకిల్ యాత్రకు మద్దతుగా నిలిచారు. అభ్యుదయ సైకిల్ యాత్ర అందరిలో అవగాహన కల్పిస్తుందని ప్రజలు చర్చించుకోవడం గమనార్హం.

సొంత నిధులతో శ్మశాన వాటికను శుభ్రపరిచిన చిన్ని

విశాలాంధ్ర - పాలకొండ : తమ సొంత నిధులతో పాలకొండ పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త దుంపల రమేష్ బాబు(చిన్ని) వెచ్చించి సత్యసాయి మందిర సమీపాన ఉన్న స్మశాన వాటికను పరిసర ప్రాంతాలన్నీ కూలీలను పెట్టి శుభ్రం చేయించారు ఈ స్మశాన వాటికలో పిచ్చి మొక్కలతో డొంకలు తుప్పలతో అపరిశుభ్రంగా ఉండేది ఈ పరిస్థితిని చూసిన రమేష్ బాబు సొంత నిధులు సుమారు 30 వేల రూపాయలను వ్యయం చేసి శుభ్రం చేయించారు దహన కార్యక్రమాలు నిర్వహించే ప్రదేశాన్ని ఎత్తు చేయించి అందుబాటులోకి తెచ్చారు అలాగే ఆసుపత్రి రహదారి వెంకటిరాయుడు కోనేరు గట్టు వద్ద రోడ్డు ఎత్తుగా ఉండడంతో ప్రమాదాలు జరుగుతూ ఉన్నాయి దీనిని కూడా గమనించి రహదారి పనులు కూడా చేయించారు రమేష్ బాబు చేపడుతున్న సామాజిక కార్యక్రమాలకు పట్టణానికి చెందిన పలువురు పెద్దలు సామాజిక మాధ్యమాల్లోప్రశంసలు కురిపించారు.

మొక్కలు నాటిన విద్యార్థులు



విశాలాంధ్ర - పాలకొండ : పాలకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో శనివారం వడమ ఇందిరానగర్ కాలనీలలో మొక్కలు నాటే కార్యక్రమం ప్రిన్సిపాల్ శ్యాంబాబు ఆధ్వర్యంలో చేపట్టారు ఈ సందర్భంగా నగర పంచాయతీ కమిషనర్ రత్నరాజు మాట్లాడుతూ విద్యార్థులు విరివిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అడపా బాబ్జి నాయుడు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు జయమని రాజు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అంబేద్కర్ పేరు ప్రజల్లో చిరస్థాయిగా ఉంటుంది : ఎమ్మెల్యే విజయ్ చంద్ర

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ పేరు శాశ్వతంగా ప్రజల్లో నిలిచి ఉంటుందని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పేర్కొన్నారు. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని పార్వతీపురంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే అంబేద్కర్ సమాజానికి అందించిన సేవలను ప్రస్తుతించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జై భీమ్ అనేది కేవలం నినాదం మాత్రమే కాదని భారతీయులు ముఖ్యంగా ఓబీసీల గుండె చప్పుడు అని స్పష్టం చేశారు. ప్రపంచంలో అంబేద్కర్ లాంటి వ్యక్తి లేరని తెలిపారు. చాలామంది ప్రముఖులు పుడతారు చనిపోతారు కానీ అంబేద్కర్ మరణించి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే భారతదేశాన్ని సమగ్రంగా నడిపిస్తోందని వెల్లడించారు. సమాజంలో ఏ సమస్య వచ్చినా దానికి పరిష్కారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే లభిస్తోందన్నారు. ప్రస్తుతం ఎలాంటి ఉద్యమం చేయాలన్నా అంబేద్కర్ రాజ్యాంగంలోని నినాదాలే ఆయుధాలుగా మారుతున్నాయని ఎమ్మెల్యే తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ మరియు మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - సీతానగరం : స్థానిక మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం నేడు ఆదివారంనాడు ఎంపీపీ బలగ రవణమ్మ అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో ఎం ఎల్ ఎన్ ప్రసాద్ తెలిపారు. ఈకార్యక్రమానికి మండలంలోని ఎంపీటీసీలు, మండలస్థాయి అధికారులు, సర్పంచులు హాజరుకావాలని కోరారు. పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నందున ఆదివారంనాడు ఈసమావేశంనిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

ఈ పాఠశాలలో మా పిల్లలకు భద్రత లేదు.. ప్రధానోపాధ్యాయునిపై చర్యలు తీసుకోవాలి

ఏఐఎస్ఎఫ్ డిమాండ్

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్/ బెలగాం : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్స్ డే సమావేశంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, తల్లిదండ్రుల మధ్య ఉద్రిక్తత నెలకొంది. పాఠశాల పనితీరు, ఆహార నాణ్యతపై తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో, పాఠశాల ప్రధానోపాధ్యాయునిపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.తల్లిదండ్రులు విద్యార్థులు సమ్మేళన కార్యక్రమంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఉపాధ్యాయులకు తెలిపేందుకు తల్లిదండ్రులు మైక్ ఇవ్వాలని కోరినప్పటికీ ప్రధాన ఉపాధ్యాయుడు ప్రసాద్ మైకు ఇచ్చేందుకు నిరాకరించడంతో వారి మధ్య కొంతమేర తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ ప్రధానంగా ఈ పాఠశాలలో 9వ,10వ తరగతులకు బోధించేందుకు సీనియర్ ఉపాధ్యా యులను ప్రధానోపాధ్యాయుడు తరగతులకు పంపించకుండా ఏకపక్ష ధోరణి వ్యవహరిస్తున్నారని, విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన కీలక అంశంలో ఈయన నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పాఠశాల

దినసరి భోజనంలో నాణ్యతా లోపాలు ఉన్నాయని ఉడకని అన్నం, నాణ్యతలేని వంటకాలు పిల్లల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయని, ఈ పాఠశాలలో పిల్లలకు సరియైన బాత్రూములు ఏర్పాటు చేయకపోవడంతో విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఈ ప్రధాన ఉపాధ్యాయుడు ఇతర ఉపాధ్యాయుల పట్ల సఖ్యతగా ఉండకుండా నియంతలాప్రవర్తిస్తున్నారనిపలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేసారు.ఈ విషయాలపై ఇప్పటికే జిల్లా కలెక్టర్‌కు, జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేసినప్పటికీ నేటికీ ఈ ప్రధానోపాధ్యాయుడిపై చర్యలు తీసుకోక పోవడం అన్యాయమని గతంలో పలు కారణాలతో సస్పెండ్ అయిన ఈయనను ఇదే పాఠశాలకు మరలా ప్రధానోపాధ్యాయుడిగా జిల్లా అధికారులు ఎలా నియ మించారని వారు ప్రశ్నించారు. ఈ విషయంపై ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి రవికుమార్ స్పందించి మాట్లాడుతూ స్థానిక బాలికోన్నత పాఠశాల లో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్స్ సమావేశంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడి పై తల్లిదండ్రులు చేసిన ఆరోపణలను ఆధారంగా ఆ ప్రధానోపాధ్యాయుడని తక్షణమే అధికారులు సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

ఈ ప్రధానోపాధ్యాయుని పనితీరుపై తల్లిదండ్రులు జిల్లా విద్యాశాఖ అధికారికి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకోకపోవడం అన్యాయ మన్నారు. పాఠశాలలో భోజనం నాణ్య తపై వచ్చిన ఫిర్యాదులపై ఆధారాలతో పాటు, తల్లిదండ్రుల ఆరోపణల తో ఫుడ్ కమిషన్‌కు అధికారి కంగా ఫిర్యాదు చేయడం జరుగు తుందన్నారు. పాఠశాల నిర్వహణలో లోపాలు, విద్యార్థుల ఆరోగ్యం, విద్యపై అనురంజక ధోరణి ప్రదర్శిస్తున్నారని ఆరోపిస్తూ, ప్రధానోపాధ్యాయుడిపై వెంటనే సమగ్ర విచారణ జరిపి, సస్పెండ్ చేయాల్సిన అవసరం ఉన్నదని విద్యాశాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని లేనియెడల ఏఐఎస్ఎఫ్ పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు మరువలేనివి

విశాలాంధ్ర - సీతానగరం : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు మరుగులేనివని రిటైర్డ్ బిసి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కళ్యాణ బలరాం అన్నారు. శనివారం నాడు మండలం లోని బూర్జ గ్రామంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆయన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో అంజలమ్మ, రెడ్డి అన్నం నాయుడు, చీపురువల్లి కిరణ్ కుమార్, గుణుపూరు సింహాచలం పాల్గొన్నారు.

వైసీపీ నుండి జనసేనలో భారీ చేరికలు

విశాలాంధ్ర - సీతంపేట : పాలకొండ నియోజకవర్గం పాలకొండ మండలం దుగ్గి గ్రామం వైస్సార్సీపీ పార్టీ నుంచి 50 కుటుంబం కు చెందిన ప్రజలు మరియు ఇద్దరు వార్డ్ మెంబెర్స్ పాలకొండ నియోజక వర్గం శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరటం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో కే.అప్పలనాయుడు, గరసే. సత్తి బాబు, గంట. సంతోష్, జనసేన జానీ, వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గున్నారు.

పలు కుటుంబాలను పరామర్శించిన వీరేష్ దేవ్

విశాలాంధ్ర - కురుపాం : కురుపాంలో ఇటీవల మరణించిన పలు కుటుంబాలకు తెలుగు దేశం పార్టి రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్ శనివారం గుడ్ల నగేష్, చిన్నారి ధనుంజయ, నారాయణ శెట్టి కుటుంబాలకు పరామర్శ చేసి మరణానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.

విద్యార్థులకు భగవద్గీత పఠనం అలవర్చాలి

విశాలాంధ్ర - భామిని/సీతంపేట : విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుండి భగవద్గీత పఠనం అలవార్చలని మండల భారతీయ జనతా పార్టీ (బిజెపి) అధ్యక్షులు కలిశెట్టి శంకరరావు అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దాతలు పొట్నూరు రవి హిందూ ధర్మ పరిరక్షణ కొరకు విద్యార్థులకు అంద జేస్తున్నట్లు అయన తెలిపారు. బిల్లమడ ఎంపీయుపి స్కూల్ పిల్లలకు భగవద్గీత బుక్స్ పెన్స్ అంద జేశారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ శరత్ బాబు, గోవిందరావు, రమాదేవి, బాలకృష్ణ, కాశీ రావు నిమ్మల కవిత రేణుక భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

ప్రత్యేక సేవా శిబిరం

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం సాయిరాం డిగ్రీ కళాశాలలో గల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్-1 దత్తత గ్రామం పార్వతీపురం మండలం ఎంఆర్ నగరం గ్రామంలో ప్రత్యేక సేవా శిభిరాన్ని శనివారం 6వ రోజు నిర్వహించడం జరిగింది. గ్రామంలో కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.

దర్యాప్తుకు సార్ వచ్చారు... వెళ్లారు

అసహనం వ్యక్తం చేసిన ఫిర్యాదు దారుడు

విశాలాంధ్ర - కురుపాం : కురుపాం మండల ప్రజా పరిషత్‌లో 14వ, 15వ ఆర్థిక సంఘం నిధులు దుర్వినియోగం అయ్యాయంటూ జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ కు ఆదివాసీ గిరిజన అభ్యుదయ సంఘం అధ్యక్షుడు పిర్యాదు చేసారు. స్పందించిన జిల్లా కలెక్టర్ ఎన్.ప్రభాకర్ రెడ్డి జడ్పీ సిఈఓను సమగ్రమైన ధర్యాప్తు నిర్వహించీ నిధుల దుర్వినియోగం ఆరోపణలు పై నిజానిజాలు నిగ్గు తేల్చాలని ఆదేశించారు. ఎట్టకేలకు స్పందించిన జడ్పీ సిఈఓ బి.వి సత్యనారాయణ శనివారం ఉదయం కురుపాం మండల పరిషత్ కార్యాలయానికి ధర్యాప్తు నకు వచ్చిన సందర్భంగా ఫిర్యాదు దారుడు ఆదివాసీ గిరిజన సంఘం అధ్యక్షుడు ఆరిక చంద్రశేఖర్ పిర్యాదు కు సంబంధించిన ఆదారాలను సిఈఓ ద్రుష్టి కి తీసుకుని వెళ్ళే ప్రయత్నం చేశారు. కానీ పరిగణనలోకి తీసుకోకుండా తూతూ మంత్రంగా ధర్యాప్తు పూర్తి చేసి వెనుతిరగటం పై పిర్యాదు దారుడు అసహనం వ్యక్తం చేశారు. ధర్యాప్తు సార్... వచ్చారు... వెళ్ళారు అన్నట్లుగా తూతూమంత్రంగా జరిగిందని ప్రకటించారు. అలాగే గుమ్మడి గూడ పంచాయతీ సింగు పురం గ్రామానికి ఎలాంటి రహదారి నిర్మాణం జరుగలేదని... సమీపంలో ఎంపీడీవో కార్యాలయం లో పని చేస్తున్న ఉధ్యోగికి కుటుంబంకి చెందిన కోళ్లు ఫారంకు గ్రావెల్ రహదారిని నిర్మించుకున్నారని సింగుపురం గ్రామస్తులు సిఈఓకి తెలిపారు. క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్ళే ప్రయత్నం చేయలేదని సింగుపురం గ్రామస్థులు మండిపడ్డారు.గిరిజన ప్రాంతంలో చేయని పనులుకు నిధులు డ్రా చేసిన అధికారులపై చర్యలు తీసుకోవలసిన ఉన్నత అధికారులు వారికి వెనుకవేసుకుని రావడం పై మండిపడ్డారు. తూతూ మంత్రంగా దర్యాప్తు చేస్తామన్నప్పుడు మరెందుకు ప్రజలు నుండి పిజిఆర్ఎస్ పెట్టి వినతులు స్వీకరించడమని జిల్లా అధికారులను ప్రశ్నించారు.. ఇప్పటికైనా వత్తిడికి లొంగకుండా పక్కగా దర్యాప్తు నిర్వహించాలని డిమాండ్ చేసారు. ఎంపీడీవో జె.ఉమామహేశ్వరి, పంచాయతీ రాజ్ డిఈ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ శాఖకు హోంగార్డులు వెన్నుముక లాంటివాళ్ళు

జిల్లా ఎస్పీ ఎస్.వి మాధవ్‌రెడ్డి

విశాలాంధ్ర - పార్వతీపురం : పోలీస్ శాఖకు హోంగార్డులు వెన్నెముకలాంటివారని జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి తెలిపారు. శనివారంనాడు 63వ హెూంగార్డ్సు ఆవిర్భావన దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు పెరేడ్ కమాండర్ రమేష్ సారథ్యంలో హెూంగార్డ్స్ పెరేడ్ నిర్వహించగా జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి, అదనపు ఎస్పీ, సబ్ డివిజన్ ఏఎస్పీలు గౌరవ వందనం స్వీకరించారు.ముఖ్య అతిథి పార్వతీపురం మన్యం జిల్లాఎస్పీమాధవ్ రెడ్డి మాట్లాడుతూ 1962 డిసెంబర్ 6న హెూంగార్డ్స్ సంస్థ స్థాపించబడిందన్నారు.హెూంగార్డ్స్ సంస్థ ఒక సాదారణ సర్వీస్ లా మొదలయి, దేశంలో అన్ని రాష్ట్రాలలో అంచెలుఅంచెలుగా ఎదిగి,ఇప్పుడు పోలీస్ విబాగంలో వెన్నెముక వలె మారిందన్నారు. ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ లో హెూంగార్డ్స్ 1/3 వంతు వున్నారని, జిల్లా లో హెూంగార్డ్స్ సిబ్బంది కొరత ఉన్నప్పటికీ త్వరలో ఆకొరత లేకుండా కృషిచేస్తామన్నారు.నేరాలను కనిపెట్టుట లోను, కేసు ఇన్వెస్టిగేషన్లో ,అదికారులకి సపోర్టింగ్ గా, సరికొత్త సాంకేతిక విబాగాలలో, ట్రాఫిక్ రెగ్యులేషన్లో, వివిఐపి/విఐపి బందోబస్తు డ్యూటీలో, ఎలక్షన్ డ్యూటీలలో, పండగ డ్యూటీలలో వారి సేవలు మరువలేనివన్నారు. కేవలం మూడు రోజులు గడువు మాత్రమే పెరేడ్ శిక్షణఇస్తే ఎక్కడా ఎటువంటి పొరపాటు లేకుండా చాలాగొప్పగా చేసారని అభినందించారు. హెూంగార్డ్స్ సేవలు అభినందిస్తూ జిల్లా పోలీస్ శాఖా తరపున మీకు, మీకు సహకరించిన మీకుటుంభ సభ్యులకి ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమం అనంతరం విధి నిర్వహణలో ప్రతిభ కనబర్చిన హోం గార్డ్స్‌కి, పెరేడ్‌కి అనుగుణంగా వాయిద్యాలతో శ్రావ్యంగా ప్రదర్శించిన పోలీస్ బ్యాండ్ బృందానికి బహుమతులను అందజేసి, పెరేడ్ గ్రౌండ్‌లో శాంతికి చిహ్నంగా, హెూంగార్డ్స్ విభాగానికి చిహ్నమైన పావురాలనుఎగురవేసి కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా అదనపు ఎస్పీ ఎం.వెంకటేశ్వరావు, పార్వతీపురం ఎఎస్పి మనీషా రెడ్డి వంగల,ఆర్మ్డ్ రిజర్వు డిఎస్పీ థామస్ రెడ్డి, పార్వతీపురం సిఐ మురళి, ఆర్ఐలు నాయుడు,రాంబాబు,శ్రీనివాసరావు, మరియు ఆర్ఎస్సైలు ఇతర పోలీసు అధికారులు, హెూంగార్డులు పాల్గొన్నారు.

మంత్రి లోకేష్ పర్యటన వలన జిల్లాకు ఏం లాభం..?

విశాలాంధ్ర - బెలగాం : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యా శాఖ మంత్రి లోకేష్ పర్యటన వలన జిల్లాకు ఒరిగిందేమీ లేదని మాజీ ఉప ముఖ్య మంత్రులు సాలూరు, కురుపాం మాజీ ఎమ్మెల్యేలు పీడిక రాజన్నదొర, పాముల పుష్పశ్రీవాణి, పాలకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతిలు విమర్శించారు. వైసిపి పార్టీ జిల్లా అధ్యక్షులు పరీక్షిత్ రాజు ఆధ్వర్యంలో శనివారం పార్వతీపురం కేంద్రం వైసిపి పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ ఉప ముఖ్యమంత్రులు సాలూరు, కురుపాం మాజీ ఎమ్మెల్యేలు పీడిక రాజన్నదొర, పాముల పుష్పశ్రీవాణి, పాలకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతిలు పాల్గొన్నారు. గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రవర్తనపై నిప్పులు చెరిగారు. సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పర్యటన వలన జిల్లాకు ఒరిగిందేమీ లేదని పేటీఎం సమావేశంతో ఇటు ఉపాధ్యాయులకు గాని అటు విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు గాని ఎటువంటి ఉపయోగం లేదన్నారు. పేటీఎం కార్యక్రమం ఒక పబ్లిసిటీ స్టంట్ గా చేసుకున్నారని విమర్శించారు. గత జగనన్న పాలనలో వైసిపి ప్రభుత్వంలో విద్యాశాఖలో అనేక మార్పులు తీసుకొచ్చామని, నాడు నేడు పథకం కింద పాఠశాల రూపురేఖలు మార్చామని, కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర కాలం అయినా ఇంతవరకు చేసిందేమీ లేదని విద్యావ్యవస్థను నాశనం చేస్తున్నారని విమర్శించారు. ఫీజు రీయింబర్స్ మెంటు చెల్లించకపోవడంతో విద్యార్థులు ఫీజులు కట్టలేక చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి జిల్లా మంత్రి అయినా గిరిజనులకు చేసిందేమీ లేదని విమర్శించారు. సిఎం చంద్రబాబు నాయుడు దగ్గర తనకు ప్రాధాన్యత ఉందని చెప్పుకున్న గిరిజన శాఖా మంత్రి పాలకొండ నియోజకవర్గం భామిని మోడరన్ పాఠశాలలో నిన్న జరిగిన పిటిఎం మీటింగ్‌లో ఎందుకు కనిపించలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో గిరిజనుల కోసం అనేక పథకాలు ఇచ్చామని వివరించారు. జిల్లాలో సమస్యలు సిఎంకు వివరించి జిల్లాకు కావలసిన నిధులు తీసుకొస్తారు అనుకుంటే ఎటువంటి హామీ లేకుండా సినిమా షూటింగ్ లాగా మీటింగ్ పెట్టుకుని వెళ్లిపోయారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చేసిందేమీ లేదు కానీ మేము నిర్మించిన రోడ్లను భవనాలను ప్రారంభోత్సవం చేస్తున్నారని మండిపడ్డారు. గిరిజన శాఖ మంత్రి సంధ్యారాణి జగన్ పై విమర్శలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. మంత్రి ఇలాఖాలో ఒక ఆడబిడ్డకు అన్యాయం జరిగిందని మొరపెట్టుకున్నా పిఏను ఎందుకు అరెస్ట్ చేయలేదన్నారు. మంత్రి సంధ్యారాణి గొప్పలు చెప్పుకోవడం తప్ప జిల్లాలో గిరిజనులకు ఎటువంటి పథకాలను గానీ, నిధులు మంజూరు గానీ నిధులు తీసుకుని రావడంలేదని మా హయాంలో మంజూరు చేసిన పలు పాఠశాలలను, బ్రిడ్జిలను కూడా నిర్మించకుండా వదిలేశారని మేము శంకుస్థాపన చేసిన పలు పనులను ప్రారంభించకుండా వదిలేశారని విమర్శించారు.

ప్రణాళిక బద్ధంగా చదివితే విజయం

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : పదో తరగతి పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం ప్రతి విద్యార్థి క్రమ శిక్షణతో చదువుకుంటే తప్పనిసరిగా విజయం సాధిస్తారని పెద్ద బండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం గౌరీ సూచించారు. 100 రోజుల ప్రణాళికను శనివారం పాఠశాల ఆవరణలో ప్రారంభించి విద్యార్థులచే సరస్వతి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పదో తరగతి పరీక్షలు ప్రారంభానికి 100 రోజుల కాలం ఉందని, ఇప్పటినుంచే ప్రణాళిక బద్ధంగా ప్రతి విద్యార్థి ప్రతి రోజును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పరీక్షలకు సిద్ధమయ్యే ప్రతి విద్యార్థి ప్రతి క్షణాన్ని సద్వినియోగం చేసుకోవాలని అప్పుడే విజయం సులభతరం అవుతుందన్నారు. పాఠ్యాంశాల ప్రకారం ఎటువంటి అనుమానాలు ఉన్న అటువంటి విద్యార్థులు సందేహించకుండా ఆయా ఉపాధ్యాయులచే ప్రత్యేక తరగతులు నిర్వహించి ప్రతి అంశాన్ని తెలుసుకోవాలని కోరారు. పబ్లిక్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందాలని విద్యార్థులకు మార్గదర్శకాలు ఇచ్చారు. పరీక్షలను ధైర్యంగా ఎదుర్కోవాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు అమరాపు సూర్యనారాయణ అన్నారు.

గర్భిణీలు బాలింతలు విధిగా పౌష్టికాహారం తీసుకోవాలి

ఎంపీడీవో జి పైడితల్లి

విశాలాంధ్ర - గరుగుబిల్లి :రక్తహీనత నివారణే ధ్యేయం గా అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందజేస్తున్న పౌష్టికాహారమును గర్భిణీలు, బాలింతలు విధిగా తీసుకోవాలని మండల పరిషత్తు అభివ ృద్ధి అధికారి జి పైడితల్లి అన్నారు.మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రం(2)ను శనివారం మండల పరిషత్ అభివ ృద్ధి అధికారి జి పైడితల్లి పరిశీలించారు.ఈసంద ర్భంగా అంగన్వాడీ కేంద్రంలో మెనూ ప్రకారం వండిన వంటలను పరిశీ లించి రుచి చూశారు.అదే విధంగా అంగన్వాడి కేంద్రంకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు.అనంత రం మండల పరిషత్ అభివ ృద్ధి అధికారి పైడితల్లి మాట్లాడుతూ పోషకాహారము యొక్క ప్రాముఖ్యత గురించి అంగన్వాడి వర్కర్లు ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని కోరారు.పౌష్టికాహారంపై అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పౌష్టికాహార నిర్వహణపై మహిళా, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్ పల్ల కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

అసమర్ధ మంత్రిగా పేరు గడించారు

18 నెలలకే కూటమి ప్రభుత్వంపై ప్రజలలో తీవ్ర అసంతృప్తి

మాజీ ఎమ్మెల్యే కళావతి తీవ్ర విమర్శ

విశాలాంధ్ర-పాలకొండ: జిల్లాకుచెందినఎంతోమంది గిరిజనులు ప్రజాప్రతినిధులుగా పనిచేసి పదవులకు వన్నె తీసుకుని వస్తే ప్రస్తుత గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాత్రం జిల్లా పరువు గిరిజనుల పరువు మంత్రి తీస్తున్నారని మాజీ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి ఘాటుగా విమర్శించారు శనివారం పాలకొండలో స్థానిక ఎమ్మెల్సీ ఇంటి వద్ద విలేకరుల సమావేశంలో మాట్లాడేరు మంత్రి పిఏ డ్రైవర్ పై అభియోగాలు కేసులు బ్లాక్మెయిల్ ధోరణి పై జిల్లా ప్రజలు విసిగిపోయారని చివరకు ప్రజా సంఘాలు సైతం తీవ్ర విమర్శలు చేస్తున్న మంత్రికి చీమకుట్టినట్టైనా లేదని అన్నారు మంత్రి గిరిజన సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేశారని వారి కుటుంబం అనుచరులు కోసమే ఆమె పనిచేస్తున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు మంత్రికి అక్షింతలు చలేరని అప్పుడే మంత్రి స్పందిస్తున్నారని విమర్శించారు ఇటీవల జరిగిన ఘటనలకు సీఎం లోకేష్ లు మంత్రిని తీవ్రంగా మందలించారని అన్నారు అందుకే భామిని లో జరిగిన ముఖ్యమంత్రి సమావేశానికి జిల్లా మంత్రి అయి ఉండి కూడా సంధ్యారాణి హాజరు కాలేకపోయారని అన్నారు ఇప్పటికైనా మార్పు తెచ్చుకొని పాలనపై ద ృష్టి సారించాలని హితవు పలికారు ఇటీవల పాలకొండ వచ్చిన మంత్రి గిరిజన సంక్షేమము గురించి చెబుతారని చూసామని ఆమె తన శాఖను మర్చిపోయి టిడిపి పెద్దల మెప్పు కోసం తమ పార్టీ అధినేత జగన్ ను తిట్టడానికే వచ్చారని విమర్శించారు జగన్ ఏనాడైనా మంత్రి కుటుంబాన్ని దూషించినట్లు ఆధారాలు ఉన్నాయా అని ప్రశ్నించారు బామినిలో జరిగిన మెగా పేరెంట్స్ దినోత్సవం ఒక ఈవెంట్ గా మార్చి వేశారని విమర్శించారు అక్కడ అభివ ృద్ధి విద్యార్థుల ఆంగ్లభాష నైపుణ్యాలు తమ పార్టీ అధినేత జగన్ ముఖ్యమంత్రిగా తీసుకున్న విద్యాసంస్కరణలలో ఫలితమే అని గుర్తు చేశారు తోటపల్లి జంపర్ కోట వంశధార అభివ ృద్ధి గురించి ఏమీ చెప్పలేదని అన్నారు రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉపయోగపడే విధంగా ఎక్కడ కూడా ప్రారంభించిన దాఖలాలు లేవని అన్నారు మిల్లర్లు ఇష్టానుసారంగా రైతుల వద్ద నుంచి దోపిడీ చేస్తున్న ఈ ప్రభుత్వ యంత్రాంగం కళ్ళు మూసుకుని ఉందని ఘాటుగా విమర్శించారు ఉచిత బస్సుతో మహిళలు గౌరవాన్ని దిగజార్చి మహిళలకు కించపరిచే విధంగా ఉందని అన్నారు నేటికీ కూడా కొత్త సామాజిక పెన్షన్లు ఇచ్చిన పాపానికి పోలేదని అన్నారు కనీసం వితంతు పింఛన్లు ఇచ్చిన సంతోషమేనని అన్నారు.పాలకొండ అభివ ృద్ధిని పూర్తిగా విస్మరించారని అన్నారు నాడు నేడుతో విద్యా వ్యవస్థ అభివృద్ధిని ప్రస్తుత ముఖ్యమంత్రి కల్లారా చూశారని ఇప్పటికైనా మా పార్టీ హయాంలో జరిగిన ప్రభుత్వ ప్రజా పాలన చూసి సిగ్గుపడాలని అన్నారు ఈ సమావేశంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరఘట్టం ఎంపీపీ ధమలపాటి వెంకటరమణ కనపాక సూర్య ప్రకాష్ పాలవలస ధవళేశ్వరరావు వెలమల మన్మధరావు లిల్లీ పుష్పనాదం కడగల వెంకటరమణ దుప్పాడ పాపి నాయుడు సర్పంచ్ తిర్లంగి ఉపేంద్ర కుమార్ నల్లి శివప్రసాద్ పళ్ళ భాను రణస్థలం రాంబాబు కాంతారావు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పీటీఎం సమావేశాలకు ప్రజాప్రతినిధులను ఆహ్వానించలేదని సర్పంచ్ పేర్కొనటం హాస్యాస్పదం

టిడిపి మండల అధ్యక్షులు పోత్తూరు కొండలరావు

విశాలాంధ్ర- జీకే విధి: మెగా పిటీఎం 3.0 కార్యక్రమాలకుమండలంలోనిప్రజాప్రతినిధులను ఆహ్వానించలేదని వైసిపి నాయకుడు దామనాపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణఅనటం హాస్యాస్పదంగా ఉందని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పొత్తురు కొండలరావు అన్నారు. ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ మండలంలో ఎంపీపీ, మరియు సర్పంచులు, ఎంపీటీసీలు కొంతమంది మెగా పిటిఎం 3.0 కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారని పూర్తి వివరాలు తెలియకుండా సర్పంచు రామకృష్ణఉపాధ్యాయులను నిందించటం బాధాకరమని ఆయన అన్నారు. విద్యను నేర్పే ఉపాధ్యాయులకు విద్యార్థుల భవిష్యత్తు పరమావధిగా ఉంటారని అన్నారు. అన్ని పాఠశాలల యాజమాన్యాలు స్కూల్ కమిటీ మరియు తల్లిదండ్రులకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ ఈ సమావేశాలకు ఆహ్వానించారని, అంతేకాకుండా ప్రజాప్రతినిధులను కూడా ఆహ్వానించారని అందుబాటులో ఉన్న ప్రజా ప్రతినిధులు ఈ సమావేశాలకు హాజరు అయ్యారని దీన్ని సర్పంచ్ రామకృష ్ణరాజకీయం చేయటం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని వారు అన్నారు.

వేంకటేశ్వరుని దర్శించుకున్నా వీరేష్ దేవ్

విశాలాంధ్ర-కురుపాం:తోటపల్లి శ్రీ వేంకటేశ్వరుని తెలుగు దేశం పార్టి రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్ శనివారం ఉదయం దర్శించుకున్నారు. ఈసందర్భంగా నూతనంగా ఆలయం చైర్మన్ గా నియమితులైన ఫకీరు నాయుడు కు శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ అభివ ృద్ధి ని కమిటీ అధ్యక్షుడు డొల్లు పారినాయుడు ,చైర్మన్ ,ఈఓ లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అన్న ప్రసాదం స్వీకరించారు.గరుగుబిల్లి మండల నాయకులు,అంబటి రాంబాబు ,అక్కేన మధు తదితరులు పాల్గొన్నారు

మహిళ కండక్టర్ కు హార్దిక సాయం

విశాలాంధ్ర-పాలకొండ: తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఇంటికే పరిమితమైన పాలకొండ ఆర్టిసి డిపోలో కండక్టర్గా విధులు నిర్వహిస్తున్న ఎన్ దుర్గా కు ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు శనివారం ఆర్థిక సాయం 50 వేల రూపాయలను ఎంప్లాయిస్ యూనియన్ జోనల్ కార్యదర్శి భాసూరు క ృష?మూర్తి మరియు డిపో నాయకులు నేరుగా ఇంటికి వెళ్లి ఆర్థిక సహాయం అందించారు ఆరోగ్యంపై ఆరా తీశారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు డిపో నాయకులు మహిళ కండక్టర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం

విశాలాంధ్ర- గుమ్మలక్ష్మీపురం:పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండలంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం నాడు జియ్యమ్మవలస మండల స్థాయి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. మండల పార్టీ అధ్యక్షులు జోగి భుజంగరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ప్రభుత్వ విప్ కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివ ృద్ధి, పార్టీ బలోపేతం, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివ ృద్ధి పథకాలను ప్రతి ఇంటికీ చేరవేయడం పార్టీ బాధ్యత అని పేర్కొన్నారు. మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 100 శాతం కూటమి అభ్యర్థులనే గెలిపించే విధంగా క ృషి చేయాలని సూచించారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకునేలా కార్యాచరణ రూపకల్పన చేయాలని అన్నారు. పార్టీ అభివ ృద్ధి, ప్రజా పరిచయం, గ్రామ స్థాయి ఎన్నికల వ్యూహాలపై ఎమ్మెల్యే నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

గాడి తప్పిన భద్రగిరి ఐసిడిఎస్! విధులకు హాజరు కాని సిబ్బంది

విశాలాంధ్ర- గుమ్మలక్ష్మీపురం: మండలంలోని భద్రగిరి ఐసిడిఎస్ అధికారులు విధులకు సక్రమంగా హాజరు కాకపోవడంతో పాలన పూర్తిగా గాడి తప్పుతోంది. ఎవరైనా కార్యాలయానికి వెళ్లి ఉద్యోగులు వచ్చారా అని అడిగితే క్రింది స్థాయి సిబ్బంది ఏమో తెలియదు అని సమాధానం చెప్పడం పరిపాటగా మారింది. అడిగే అధికారి లేకపోవడంతో అంగన్వాడి ఉద్యోగులు ఇష్ట రాజ్యాంగ విధులు నిర్వహిస్తున్నారని ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు అందరు కూడా పార్వతిపురం జిల్లా కేంద్రంలోనే కాలక్షేపం చేస్తున్నారు. ప్రజలకు సిబ్బంది అందుబాటులో లేకపోవడం పలు పనులు ఆటంకంగా మారుతున్నాయి. ఎక్కడ విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్ వినోద్ కుమార్ పది రోజులకు ఒకసారి అయినా విధులకు వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. జిల్లాస్థాయి అధికారులు అండదండలో తోనే విధులకు రాకుండా జిల్లా కేంద్రంలో ఉంటున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదే కొనసాగితే భవిష్యత్తులో భద్రగిరి అంగన్వాడి పూర్తిగా నెరవేర్యం కాక తప్పదని ప్రజలు మండిపడుతున్నారు. భద్రగిరి ఐసిడిఎస్ కార్యాలయం పై జిల్లా అధికారులు ద ృష్టి సారించి ఉద్యోగులు సక్రమంగా విధులకు హాజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చేయూత

ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి సహకారంతో సీఎం సహాయనిధి



విశాలాంధ్ర -. వి . ఆర్ . పురం :అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రంలోని వడ్డిగూడెం గ్రామపంచాయతీలో వడ్డిగూడెం, ఒడ్డిగూడెం కాలనీలో శనివారం కూటమి నాయకులు చేతుల మీదుగా సీఎం సహాయ నిధిని కోట్ల యశోదకు 40 000 వడ్డిగూడెం గ్రామానికి చెందిన ముత్యాల వెంకట సాయి ఉదయ్ కిరణ్ కి చెక్కుల రూపంలో అందజేయడం జరిగింది, అనంతరం టిడిపి మండల అధ్యక్షులు బొర్ర నరేష్, జనసేన మండల అధ్యక్షులు మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యమే మహాభాగ్యం ఆరోగ్యవంతమైన వ్యక్తులతో ఆనందమయ జీవితం తోనే అభివ ృద్ధి సాధ్యం శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉల్లాసంగా జీవితం సాఫల్యం చేసుకోగలమని కుటుంబంలో ఒకరు అనారోగ్యం పాలైతే కుటుంబం మొత్తం కలత చెందుతుందని మీ కుటుంబంలో వ్యక్తి అనారోగ్యానికి గురికావడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదలందరికీ అత్యున్నత వైద్యం అందించాలని సీఎం సహాయ నిధి హాస్పటల్ ఖర్చులకోసం తన వంతు ఇవ్వడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు, ఆలయ కమిటీ చైర్మన్ బొర్రా ఆదినారాయణ , బీసీ సెల్ అధ్యక్షుడు ముత్యాల సిద్దు, జనసేన వీర మహిళ రాణి, బాగుల అంజనరావు,మాజీ సొసైటీ చైర్మన్ ముత్యాల శేఖర్, స్కూల్ చైర్మన్ శంకర్రావు, ముత్యాల శ్రీధర్ , ముత్యాల సత్యనారాయణ, బిజెపి నాయకులు ముత్యాల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు

ఘనంగా భారతరత్న అంబేద్కర్ వర్ధంతి

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం :నేడు కీర్తిశేషులు భారతరత్న అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని కురుపాం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గుమ్మలక్ష్మీపురం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో గల అంబేద్కర్ విగ్రహం నకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిస్తూ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కాగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న కురుపాం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ అడ్డాకుల చిన్నారావు మాట్లాడుతూ, రాజ్యాంగం పరిరక్షణతోనే బలహీన వర్గాలైన ఎస్సీ,ఎస్టి, బీసీ, మైనారిటీ ప్రజల హక్కులకు భద్రత ఉంటుందని రాజ్యాంగము మౌలిక విలువలు కొద్దిమంది పెత్తందారుల చేతుల్లోకి ఈపాటికి వెళ్లాయని, వీరి కబంధ హస్తాల్లోంచి రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. కాగా,అణగారిన వర్గాలైన మనం మరింత జాగారూకతతో రాజ్యాంగం కల్పించిన హక్కులు పరిరక్షణకు జెండాలు అజెండాలు అంటూ తరతర బేధాలను విడిచిపెట్టి ఐక్యమత్యంగా ముందుకు కొనసాగాలని ఈ సందర్భంగా మరొక మారు దండోరా వేస్తూ... గత దశాబ్ద కాలంగా దేశాన్ని ఏలుబడి చేస్తున్న బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని కాదంటూ, బిజెపి ప్రభుత్వ పెద్దలు ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర హెూం మంత్రి అమిత్ షాల ఏఐ తో రూపుదిద్దుకున్న ప్రత్యామ్నాయ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ... ప్రజల హక్కుల హననానికి పాల్పడుతుందని మండిపడ్డారు. ఈ విషయంలో అటు కేంద్రంలో బిజెపి, ఇటు రాష్ట్రంలో సీఎం చంద్రబాబు సారధ్యంలో గల కూటమి ప్రభుత్వాలు రెండు పోటీ పడుతున్నాయని దుయ్యబట్టారు. ఈ విపత్కర పరిస్థితుల ద ృష్ట్యా భారత రాజ్యాంగ పరిరక్షణకు... విలువలు అన్నిటికంటే బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కుల పరిరక్షణకు మనమంతా ఏకమై నిబద్ధతతో క్షేత్రస్థాయిలో పోరాడుతూనే, ఇందుకు మేధావులు, విద్యావంతులు, ప్రజాస్వామ్యవాదులు, వెరసి యువత, మహిళలు అండగా నిలవాలని ఆకాంక్షిస్తూ ఈ సందర్భంగా చిన్నారావు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కురుపాం మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసాల ఫ్రాన్సిస్, గుమ్మలక్ష్మీపురం మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోలక జయరాం లతో పాటుగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు పాలక దేవానంద్, మరియు పార్టీ ముఖ్య కార్యకర్తలు పాలక సంపత్ కుమార్, గంట రాహుల్ సాయి, బిడ్డిక శ్రీధర్, ఆటో యూనియన్ ప్రతినిధులు నర్సిపురం బొందు, మహేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

విశాలాంధ్ర. - వి. ఆర్. పురం:అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని కుటుంబ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం అంబేద్కర్ వర్ధంతినీ ఘనంగా నిర్వహించారు. సంఘం ప్రతినిధులు, స్థానిక నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, రాజ్యాంగ నిర్మాత "డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చూపిన సమానత్వ మార్గాన్ని అనుసరిస్తూ, దళిత కుటుంబాలందరికీ అండగా, దండగా నిలుస్తాం. వారి సమస్యల పరిష్కారానికి సంఘం ఎల్లప్పుడూ ముందుండి క ృషి చేస్తుంది" అని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూఅంబేద్కర్ ఆశయాలను నెరవేర్చే దిశగా సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు అనంతరం అంబేద్కర్ కమిటీ సంఘ అధ్యక్షుడిగా గడ్డం శ్రీను కార్యదర్శి ముయ్యేటి మధు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి ఇంటి సుదర్శన రావు గౌరవ అధ్యక్షుడు గుబ్బల ఆనంద్ గౌరవ సలహాదారు లాడి శ్రీనివాస్ మహిళా అధ్యక్షురాలు భక్తుల నాగమణి, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బాలికల పాఠశాల హెచ్ఎంను వెంటనే సస్పెండ్ చేయాలి

ఎఐఎస్ఎఫ్ జిల్లా సమితి డిమాండ్

విశాలాంధ్ర - బెలగాం : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్స్ డే సమావేశం (ఆత్మీయ సమ్మేళనం) ఉద్రిక్తతలకు వేదికైంది. పాఠశాల పనితీరు, ఆహార నాణ్యతపై తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో, పాఠశాల ప్రధానోపాధ్యాయునిపై చర్యలు తీసుకోవాలని (అఖిల భారత విద్యార్థి సమాఖ్య) ఎఐఎస్ఎఫ్ జిల్లా సమితి డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రవి కుమార్ మాట్లాడుతూ 9, 10వ తరగతుల వంటి కీలక తరగతులకుసరైనఉపాధ్యాయులనుకేటాయించకపోవడంపై తల్లిదండ్రులు సమావేశంలో హెచ్ఎంను ప్రశ్నించారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన కీలక అంశంలో పాఠశాల నిర్లక్ష్యం అసహ్యం అని పేర్కొన్నారు.

ఆహార నాణ్యతపై తల్లిదండ్రుల ఆగ్రహం :

స్కూల్ దినసరి భోజనంలో నాణ్యతా లోపాలు ఉన్నాయని తల్లిదండ్రులు తీవ్ర ఆరోపణలు చేశారని, ఉడకని అన్నం, నాణ్యతలేని వంటకాలు పిల్లల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయని పలువురు తల్లిదండ్రులు సమావేశంలో ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలుస్తోందన్నారు. తల్లిదండ్రుల ఈ ప్రశ్నలకు ప్రధానోపాధ్యాయుడు ఇచ్చిన ప్రతిదీ రాయలేరు, చెప్పలేరన్న సమాధానం మరింత ఆగ్రహానికి దారితీసిందని తెలిపారు. భోజనం నాణ్యతపై వచ్చిన ఫిర్యాదులపై ఆధారాలతో పాటు, తల్లిదండ్రుల ఆరోపణలను పరిశీలించి ఫుడ్ కమిషన్‌కు అధికారికంగా ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు.

తక్షణ సస్పెన్షన్ కు డిమాండ్ :

పాఠశాల నిర్వహణలో లోపాలు, విద్యార్థుల ఆరోగ్యం మరియు విద్యపై అనురంజక ధోరణి ప్రదర్శిస్తున్నారని ఆరోపిస్తూ ప్రధానోపాధ్యాయుడిపై వెంటనే సమగ్ర విచారణ జరిపి సస్పెండ్ చేయాల్సిన అవసరం ఉన్నదని డిమాండ్ చేశారు. విద్యాశాఖ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని లేదంటే ఎఐఎస్ఎఫ్ పెద్ద ఎత్తున ఆందోళనలు ప్రారంభించకుండా ఉండదని హెచ్చరించారు.

ఔట్సోర్సింగ్ జూనియర్ అసిస్టెంట్ పోస్టులు ఆదివాసులతోనే, భర్తీ చేయాలి

ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ

విశాలాంధ్ర- పాడేరు: పాడేరు ప్రభుత్వ వైద్య కళాశాలలో ఔట్సోర్సింగ్ పోస్టులు ఆదివాసులతోనే భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాక ృష? డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాల, పాడేరు నందు 244 వివిధ పారామెడికల్, మినిస్టీరియల్ పోస్టులకు ఒప్పంద పొరుగుసేవల పద్ధతిలో 29 క్యాడర్లలో ఉన్న వివిధ పోస్టులను భర్తీ చేయుటకుగాను 30 -12 -2024 తేదీన ప్రకటన ఇచ్చిన విషయం విదితమే. అయితే ప్రస్తుతం జూనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ అసిస్టెంట్ ఔట్సోర్సింగ్ 27 పోస్టులకు భర్తీ చేసేందుకు రిలీజ్ చేశారు. జూనియర్ అసిస్టెంట్ ఔట్సోర్సింగ్ పోస్టులు ఆదివాసులతోనే భర్తీ చేయాలని, ఆదివాసి ప్రాంత వైద్య మెడికల్ కాలేజీలో ఆదివాసులకు ఉద్యోగాలు లేకపోవడం చాలా దుర్మార్గమని, ఆదివాసులకు ఇస్తున్న ఉద్యోగాలు కేవలం స్వీపర్ సెక్యూరిటీ పోస్టులతో సరిపెడుతున్నారని ఆదివాసులకు రాష్ట్ర ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తుందని, ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసులకు అభివ ృద్ధి పదంలో కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్నామని గొప్పలు చెప్పుకొని, మెడికల్ కళాశాలలో ఆదివాసులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని పాడేరు వైద్య కళాశాలలో ఔట్సోర్సింగ్ పోస్టులన్నీ ఆదివాసులతోనే భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు.

పర్యాటక వాహనాలపై ముమ్మర తనిఖీలు

రూ.1 లక్షకు పైగా జరిమానా

విశాలాంధ్ర -మారేడుమిల్లి:పర్యాటక వాహనదారులు విధిగా భద్రతా నియమాలను పాటించాలని రంపచోడవరం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆర్. రాజేష్ తెలిపారు.శనివారం మారేడుమిల్లిలో వారపు సంత మరియు పర్యాటకుల రద్దీని ద ృష్టిలో ఉంచుకుని, స్థానిక వన విహారీ ప్రాంతం వద్ద ఎంవీఐ ఆధ్వర్యంలో అధికారులు ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా ఎంవీఐ ఆర్. రాజేష్ మాట్లాడుతూ, ప్రతి వాహన చోదకుడికి డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి అని స్పష్టం చేశారు. అలాగే, వాహనంలో ప్రయాణించేటప్పుడు సీట్ బెల్ట్ ధరించడం, వాహనాలకు సంబంధించిన రికార్డులు (పత్రాలు) కచ్చితంగా వెంట ఉంచుకోవాలని పర్యాటక వాహనదారులకు సూచించారు.మద్యం సేవించి ఎవరైనా వాహనాలను నడిపినట్లు తేలితే, శాఖాపరమైన చర్యలు తీసుకుని, వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.ఈ తనిఖీల్లో భాగంగా నిబంధనలు పాటించని 14 వాహనాలకు అధికారులు జరిమానా విధించారు. మొత్తం మీద సుమారు రూ. 1,04,240/- (ఒక లక్ష నాలుగు వేల రెండు వందల నలభై రూపాయలు) జరిమానాలు వసూలు చేసినట్లు తెలిపారు.

బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం అద్భుతం

టిడిపి మండల అధ్యక్షుడు చంద్రరావు

విశాలాంధ్ర -చింతపల్లి :- భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం అద్భుతమని తెదేపా మండల అధ్యక్షుడు కిలో పూర్ణ చంద్రరావు అన్నారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించడం లో కీలక పాత్ర పోషించిన డాక్టర్ భీమ్ రావు రామ్ జీ అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక పాత బస్టాండ్ కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆయన ఆధ్వర్యంలో కూటమి పార్టీలకు చెందిననాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగ ర్మాతే కాక గొప్ప సంఘ సంస్కర్త, న్యాయ నిపుణుడు, ఆర్థికవేత్త, గొప్ప రాజకీయ నాయకుడు అన్నారు. దళిత ప్రజల హక్కుల కోసం పోరాడిన ధీరుడు అన్నారు. భారతదేశ మొదటి న్యాయ శాఖ మంత్రి అన్నారు. బౌద్ధమతంలోకి మారి దళిత బౌద్ధ ఉద్యమానికి మార్గదర్శకత్వం వహించారన్నారు. ఆయనను "భారత రాజ్యాంగ పితామహుడని పిలుస్తారన్నారు., ఆయన వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి ఆయనకు ఘనంగా నివాళి అర్పించే అవకాశం తనకు దక్కడం అద ృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియంత్రానని తారస్థాయి పలుకులు

అధికారుల మాటలని నీటి మూటలేనా..!

విశాలాంధ్ర -పాడేరు: పాడేరు పట్టణం దిన దిన అభివ ృద్ధి చెందుతున్న తరుణంలో వెంటాడుతున్న పెద్ద సమస్య ట్రాఫిక్ సమస్య ఆది నుండి నేటి వరకు ట్రాఫిక్ సమస్య పట్టణంలో తలెత్తకుండా చేస్తామంటూ అధికారులు ప్రగలాలు పలకడమే తప్ప నేటికీ ఆచరణలో లేదు. పాడేరు పట్టణం అల్లూరి జిల్లా కావడం జిల్లా కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం ప్రజలు జిల్లా కేంద్రానికి రావడం అలాగే పర్యటక ప్రాంతానికి పర్యటకులు వివిధ ప్రాంతాల నుండి పట్టణానికి వస్తూపోతుండడంతో పట్టణంలో ట్రాఫిక్ సమస్య పెద్ద ఎత్తున తలెత్తుతుంది. జిల్లా కేంద్రం ఏర్పడిన నాటి నుండి ఆనాడు జిల్లా కలెక్టర్గా ఉన్న సుమిత్ కుమార్ పట్టణంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పరిష్కరించాలన్న ఉద్దేశంతో రోడ్లకు ఇరువైపులా ఉన్న దుకాణాలు తొలగించాలని నోటీసులు జారీ చేసి ఆర్ అండ్ బి రోడ్లకు ఆక్రమించి నిర్మాణం చేపట్టిన దుకాణ సముదాయాలు కూల్చివేసిన సంఘటనలు లేకపోలేదు అదేవిధంగా కోర్టు ఆదేశాలతో ఓల్డ్ బస్టాండ్ సమీపంలో కొన్ని దుకాణాలు నేటి కలెక్టర్ చొరవతో తొలగించినప్పటికీ రాజకీయ పలుకుబడితో ఆర్ ఎం బి రోడ్డు ఆక్రమణ చేసి నిర్మాణాలు చేసిన దుకాణదారులు అమరావతి స్థాయిలో అధికారులను కలిసి దుకాణాలు తొలగించకుండా అడ్డుకున్నారని ఆరోపణలు ఉన్నాయి.అయితే ఈ మధ్యకాలం భారీగా పట్టణంలో ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది పాత బస్టాండ్ నుండి ఆర్టిసి కాంప్లెక్స్ మీదుగా తలరి సింగి వరకు ఇటు సాయిబాబా గుడి ఎంపీడీవో కార్యాలయం వరకు భారీగా ట్రాఫిక్ సమస్య కొనసాగుతుంది దీన్ని కట్టడి చేసేటటువంటి అధికారులు కళ్ళకు గంతుల వేసుకొని నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడంపై పట్టణ ప్రజలతో పాటు వివిధ ప్రాంతం నుండి వచ్చిన ప్రజలు గగ్గోలు పెడుతున్న పరిస్థితి లేకపోలేదు. పట్టణంలో చిరు వ్యాపారులు రోడ్లపై పెట్టి కనీసం వాహనాలు నిలుపుదల చేయడానికి కూడా స్థలం లేకుండా ఆక్రమించి మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. పంచాయతీ రెవెన్యూ అధికారులు కాసులకు అమ్ముడుపోయారని బహిరంగనే మాట్లాడుకుంటున్న పరిస్థితి లేకపోలేదు. ఆనాటి నుండి అధికారులు ట్రాఫిక్ సమస్య లేకుండా చేస్తామన్న మాటలు నీటి మూట్టలుగాని మిగిలిపోయాయి ఈ సమస్య తారాస్థాయికి చేరుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టణ అభివ ృద్ధికై ఒక అడుగు ముందుకేయ్యాలని పట్టణవాసులతోపాటు జిల్లా కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం అటు పర్యటక ప్రాంతానికి వీక్షించేందుకు వస్తున్న ప్రజలు అవయధాన వ్యక్తం చేస్తున్నారు అధికారులు అటుగా అడుగులు వేస్తారో లేక పట్టణంలో ట్రాఫిక్ సమస్య అలానే ఉంచుతారో వేచి చూద్దాం మరి.

గిరిజన సంప్రదయానికి ప్రతీక శ్రీ గంగమ్మ తల్లి పండగ

గంగమ్మ తల్లి ముగింపు ఉత్సవాలకు పి ఓ కు ఆహ్వానం

విశాలాంధ్ర- దుంబ్రిగుడ: గిరిజన సంప్రదయానికిప్రతిక శ్రీ గంగమ్మ తల్లి గ్రామదేవత పండగ అని గసభ సర్పంచ్ సునీత అన్నారు.మండలంలోని గసభ పంచాయితీ మొర్రిగూడ గ్రామంలో ఈనెల 1న ప్రారంభమైన శ్రీ గంగమ్మ తల్లి ఉత్సవాలు డిసెంబర్ 9 వరకు జరగనున్నాయి. గంగమ్మ తల్లి ముగింపు ఉత్సవ సంబరాలకు పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిని తిరుమణి శ్రీ పూజ కు గసభ సర్పంచ్ సునీత మర్యాదపూర్వకంగా కలిసి బొకేలు అందించి ముగింపు వారోత్సవాలకు ఆహ్వానం పలికారు. డిసెంబర్ 10న ప్రారంభం అయ్యి డిసెంబర్ 9న ముగింపు ఉన్నదని ఈ పండుగ ముగింపు సందర్భంగా అంగరంగ వైభవంగా వేడుకలు జరగనున్నాయని చెప్పారు. వారం రోజులపాటు చుట్టుపక్కల పరిధిలో గల గిరిజన భక్తులతో పాటు స్థానిక పరిసర ప్రాంతాల వారు పాల్గొని ప్రత్యేక పూజలు అందుకుంటూ శ్రీ గంగమ్మ తల్లి గ్రామ దేవత జ్యోతిని దర్శించుకుంటారన్నారు. కుటుంబ సమేతంగా పిండివంటలు, గిరిజన సంప్రదాయ ఆచార వ్యవహారాలతో ఈ ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ అన్నారు. దింసతోపాటు గిరి యువత సంప్రదాయ న ృత్యాలతో అలరిస్తారని చెప్పారు. పంటలు బాగా పండాలని, గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల గిరిజనులు ఆయురారోగ్యాలతో ఉండాలని సంకల్పంతో వారం రోజులపాటు జ్యోతి వెలుగులో గ్రామ దేవతను కొలుస్తూ శ్రీ గంగమ్మ తల్లి గ్రామ దేవత పండుగను భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేష్ కుమార్, వార్డు మెంబర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో-వీడియో తెచ్చిన ముప్పు

పర్యాటకులపై వన్యప్రాణి సంరక్షణ చట్టం-కేసు నమోదు

విశాలాంధ్ర- మారేడుమిల్లి:మారేడుమిల్లి ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం పరిధిలో వన్యప్రాణి సంరక్షణ చట్టం ఉల్లంఘనకు సంబంధించి కేసు నమోదు చేశారు. ఏలూరు జిల్లా మండవల్లి గ్రామానికి చెందిన వ్యక్తి సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వీడియో ఆధారంగా, డిసెంబర్ 4, 2025న వన్యప్రాణి సంరక్షణ చట్టం1972 ప్రకారం కేసు నమోదు చేసినట్లు మారేడుమిల్లి రేంజ్ ఆఫీసర్ ఎస్ ఏ కె ఆజాద్ తెలిపారు.సోషల్ మీడియా లో ఉన్న వీడియో ద్వారా కుట్రవాడ గ్రామ సమీపనా అడవిలో కారు కోడి ని పట్టుకుని వీడియో తీసిన ద ృశ్యాలు ఫారెస్ట్ అధికారులు గుర్తించారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా ఐదుగురు వ్యక్తులను కస్టడీలోకి తీసుకుని విచారణ కొనసాగిస్తున్నారు. విచారణ పూర్తయ్యిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని అధికారులు తెలిపారు.అదేవిధంగా, పర్యాటకులు సహా ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ వన్యప్రాణులకు ఆహారం పెట్టడం, వాటిని పట్టుకోవడం, వేటాడటం లేదా హాని కలిగించే చర్యలు చేయరాదని, అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై వన్యప్రాణి సంరక్షణ చట్టం1972 ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఫారెస్ట్ శాఖ హెచ్చరించింది.

సచివాలయం ఉద్యోగి ఆకస్మిక మృతి

విశాలాంధ్ర - కురుపాం : కురుపాం మండలం పెదగొత్తిలి పంచాయతీలో పనిచేస్తున్న సచివాలయ ఉద్యోగి (సర్వేయర్) ఎప్పరికి తేజశ్వరి (26) అనారోగ్యంతో శనివారం మృతి చెందింది. ఆమె స్వగ్రామం గుమ్మలక్ష్మీపురం మండలం సీమలగూడ భూముల సర్వే పనుల్లో చురుగ్గా పనిచేసేందని, తేజేశ్వరి ఆకస్మిక మరణంతో గ్రామంలో తీవ్ర విషాదచ్ఛాయలు నెలకొంది. ఎంపీడీఓ జె.ఉమామహేశ్వరి, పంచాయతీ కార్యదర్శి బి.చంటి, సర్పంచ్ టి.లోకనాదం సహోద్యోగులు సీమలగూడ వెళ్లి సంతాపం తెలియజేశారు. విధుల్లో క్రమశిక్షణ, ప్రజలతో మృదువైన ప్రవర్తనకు పేరుగాంచిన ఆమె మరణం సచివాలయ సిబ్బంది గ్రామస్తులకు కలచివేసింది.

ఘనంగా అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం

విశాలాంధ్ర - బెలగాం : అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పార్వతీపురం (బెలగాం) రైల్వే స్టేషన్ సమీపంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ రైల్వే ఎంప్లాయిస్ భువనేశ్వర్ జోన్ ఉపాధ్యక్షులు గంధారపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్వతీపురం (బెలగాం) రైల్వే స్టేషన్ సమీపంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ సమానత్వం, న్యాయం, హక్కుల కోసం అంబేద్కర్ చూపిన మార్గం నేటికీ ప్రతీ భారతీయుడికి ప్రేరణ అని, ఆయన ఆలోచనలు యువతలో మరింతగా వ్యాప్తి చెందాలని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాలకు భారతదేశంలో రక్షణ కల్పించిన మహనీయుడని, బలహీన వర్గాల రిజర్వేషన్ కోసం ఆయన చేసిన పోరాటం మరువలేనిదని పేద వర్గాలు అభ్యున్నతి సాధించారంటే అది ఆయన రచించిన రాజ్యాంగం వల్లనేనని అలాంటి యోధుడు భారతదేశంలో పుట్టడం గర్వకారణమని అన్నారు. అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడిన యోధుడని, భారత జాతి వున్నంతకాలం ఆయనను గౌరవించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో పార్వతీపురం ఆర్.పి.ఎఫ్ స్టేషన్ ఎఎస్ఐ హెచ్.కె పాణిగ్రాహి, జిఆర్పీ హెడ్ కానిస్టేబుల్ డి. రత్నాకర్, పార్వతీపురం ఆర్.పి.ఎఫ్ స్టేషన్ కానిస్టేబుల్ పి. రామారావు, ఎస్సీ, ఎస్టీ నాయకులు పి. ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్సీడీ సర్వే పక్కాగా చేపట్టి వ్యాధి లక్షణాలు గుర్తించాలి

విశాలాంధ్ర - బెలగాం/పార్వతీపురం రూరల్ : అసంక్రమిత వ్యాధి లక్షణాలు గుర్తించే లక్ష్యంగా ఎన్.సి.డి సర్వే నిర్వహించాలని జిల్లా ఎన్.సి.డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు స్పష్టం చేశారు. పార్వతీపురం మండలం చినబొండపల్లి, నర్సిపురం హెల్త్ వెల్నెస్ కేంద్రాలను శనివారం ఆకస్మికంగా సందర్శించారు. కేంద్రంలో ఆరోగ్య సేవలపై ఆరా తీసి, ఒపి మరియు హెల్త్ సర్వే రికార్డులు తనిఖీ చేశారు. ప్రతీ ఆరోగ్య సమస్యను స్పష్టంగా నమోదు చేయాలన్నారు.అక్కడ నిర్వహించిన సంచార చికిత్సా శిబిరంలో దీరకాలిక రోగుల పర్యవేక్షణ, చికిత్సా వివరాలు పరిశీలించారు. వైద్య పరీక్షలకు వచ్చిన వారితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. దీరకాలిక వ్యాధిగ్రస్తుల ఆరోగ్యం ప్రతీ నెలా ఏ మేరకు మెరుగు పడుతుందో ద ృష్టి సారించాలన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న అసంక్రమిత వ్యాదుల సర్వే (ఎన్.సి.డి4.%ా%) జరుగుతున్న తీరు, ఆన్లైన్ నమోదు పరిశీలించారు. రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ మొదలగు దీరకాలిక రోగ లక్షణాలు గుర్తించి సకాలంలో వ్యాధి నిర్ధారణ, చికిత్సా అందేలా కార్యాచరణ చేయాలన్నారు. ముఖ్యంగా క్యాన్సర్ లక్షణాలు గుర్తించడంలో ప్రత్యేక ద ృష్టి సారించి, నిర్దేశించిన లక్ష్యాలు చేరాలని సర్వేలో నిర్లక్ష్యాన్ని గుర్తిస్తే తగు శాఖా పరమైన చర్యలుంటాయని హెచ్చరించారు. అనంతరం కేంద్రంలో మందుల లభ్యత పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో గిరిబాబు, వైద్య సిబ్బంది రాజేశ్వరి, పద్మావతి, ప్రమీల,104 సిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

వాడ వాడలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు...

విశాలాంధ్ర - పాలకొండ : పాలకొండ పట్టణంలో మరియు మండల పరిధిలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు యాలం కుడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి వైసిపి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు అలాగే స్థానిక ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో జోనల్ కార్యదర్శి భాసూరు క ృష?మూర్తి ఉద్యోగులు యూనియన్ నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు దళిత సంఘాలు ఆధ్వర్యంలో బత్తిన మోహన్ రావు తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ రతన్ రాజు మరియు సిబ్బంది అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందతరేగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ మహోన్నతమైన వ్యక్తి అని భారతదేశానికి దిక్సూచి లాంటివారని మనం అందరం ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాలని అన్నారు ఈ కార్యక్రమాలలో ఢిల్లీ పుష్పనాదం వెలమల మన్మధరావు కడగల వెంకటరమణ దుప్పాడ పాపి నాయుడు కనపాక సూర్య ప్రకాష్ పాలవలస ధవలేశ్వరావుదళిత సంఘాల ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ

విశాలాంధ్ర - పాలకొండ : జనవానిని సద్వినియోగం చేసుకోవాలని శాసనసభ్యుడు నిమ్మక జయకృష్ణ కోరారు. శనివారం తన కార్యాలయంలో జనవాని కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి వచ్చినటువంటి అర్జీలను స్వీకరించి సంబంధిత అధికారులకు అర్జీలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు ప్రతి వారము తన కార్యాలయంలో జనవాని కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని దీనిని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు గంటా సంతోష్ కుమార్ అనీలు సుధాకర్ అప్పలనాయుడు జనసేన కార్యకర్తలు కూటమి నాయకులు పాల్గొన్నారు.

పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఔదార్యం

విశాలాంధ్ర - జియ్యమ్మవలస : మండలంలోని పెద బుడ్డిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కర్రి నారం నాయుడు (నారాయణరావు) ఔదార్యాన్ని చాటుకున్నారు. పాఠశాలకు విద్యా కమిటీ చైర్మన్ గా ఎన్నికైనప్పటినుండి పాఠశాల అభివ ృద్ధికి సంకల్పించాడు ఇందులో భాగంగా తనవంతుగా పాఠశాల ఆవరణలో ఉన్న స్థలం ఎత్తు పల్లాలుగా ఉండడంతో, చదును చేయడం కోసం తన సొంత నిధులను వెచ్చించి బ్లేడ్ ట్రాక్టర్ తో పాఠశాల ఆవరణలో ఉన్న స్థలాన్ని చదును చేయించారు. దీనితో విద్యార్థిని విద్యార్థులు విరామ సమయాలలో ఆడుకోవడానికి అనుకూలంగా ఉండడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ విధంగా తాను చదువుకున్న పాఠశాలకు సేవ చేయడం ఆనందంగా ఉందని ఆయన అన్నారు ఇదిలా ఉండగా పాఠశాలలో సుమారు 50 మంది విద్యార్థినులు ఉండగా చాలా ఏళ్లుగా నిర్మించిన టాయిలెట్ ని వినియోగిస్తూ తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో నూతనంగా నిర్మించబడి మధ్యలోనే ఆగిపోయిన టాయిలెట్లను నిర్మాణం పూర్తి చేసేందుకు ఉన్నతాధికారులు ద ృష్టి సారించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు గుంట్రెడ్డి స్వామి నాయుడు పాల్గొన్నారు.

మెనూ నాణ్యతలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

విశాలాంధ్ర - చింతపల్లి : మెనూ సక్రమంగా అమలుపరచడం ద్వారా విద్యార్థుల ఆరోగ్యం, ఆలోచన మెరుగుపడతాయని తద్వారా విద్యలో మంచిగా రాణించ గలుగుతారని పాడేరు ఐ టీ డీ ఏ ప్రాజెక్ట్ అధికారిని తిరుమణి శ్రీ పూజ అన్నారు. మండలంలోని వంగసార గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ వసతి గృహ పాఠశాలను శుక్రవారం ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వంట సరకుల నిల్వ గదిని (ఆకు కూరలు, కూరగాయలు, బియ్యం, పప్పులు, గుడ్లు, అరటి పండ్లుతదితరాలు), వంట శాలను, బోజన శాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలతో కలిసి సహ పంక్తి భోజనం చేశారు. పాఠశాల పరిసరాలతో పాటు, వంటశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, అదే క్రమంలో విద్యార్థులకు కాచి చల్లార్చిన గోరువెచ్చని నీటిని అందించాలని సూచించారు. మెనూ (పిల్లల భోజనం) నాణ్యతలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని, అదే విధంగా విద్యార్థుల ఆరోగ్య విషయంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ అవసరమని ఆశ్రమ వసతి గృహ అధికారిని ఇందిరతో పాటు ఉపాధ్యాయినిలను ఈ సందర్భంగా ఆమె ఆదేశించారు.

బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే నిమ్మక

విశాలాంధ్ర - పాలకొండ : బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని శాసనసభ్యుడు నిమ్మక జయకృష్ణ పేర్కొన్నారు. శనివారం తన కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు అయిన చెక్కులను పేద ప్రజలకు అందజేశారు వెలగవాడ గ్రామానికి చెందిన జి సింహాచలం పాలకొండ ప్రాంతానికి చెందిన చిన్ని ఆశరయ్య ధనుకోటి కాంతమ్మ తదితరులకు చెక్కులను అందజేశారు ఈ సందతరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ చెక్కులను బాధితులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు గంట సంతోష్ కుమార్ రాష్ట్ర కార్యదర్శి అప్పలనాయుడు కౌన్సిలర్ గంగు నాయుడు రాంబాబు బోగాది రమణతదితరులు ఉన్నారు.

ఈ నెల 10న బహిరంగ వేలం

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : స్థానిక పురపాలక సంఘమునకు సంబంధించిన ఐ.డి. యస్.యమ్.టి. షాపు రూములలో ప్రస్తుతము ఖాళీగా ఉన్న షాపు నెం.22 (యస్.సి. మహిళ), షాపు నెం.23 (ఒ.సి. మహిళ), షాపు నెం.30 (ఒ.సి. 25), 2 30.32 (2.5.), 2) 30.34 (2.3.),) 30.35 (..-5), షాపు నెం.36 (ఒ.సి.), షాపు నెం.40 (ఒ.సి.), షాపు నెం.44 (బి.సి.-సి జనరల్), షాపు నెం. 46 (ఒ.సి.) మరియు షాపు నెం.48 (ఒ.సి.) షాపు రూములను గుత్త నిబంధనల ప్రకారం గుత్తకిచ్చుటకు ఈ నెల 10వతేదీ బుధవారం పురపాలకసంఘ కార్యాలయ ఆవరణ యందు బహిరంగ వేలం నిర్వహించబడునని కమిషనర్ కె. కిషోర్ కుమార్ తెలిపారు.ఆశక్తి గల వారు సదరు బహిరంగ వేళంలో పాల్గొనాలని కోరారు.పూర్తి వివరాలు నిమిత్తం కార్యాలయ పని గంటలలో రెవిన్యూ విభాగము నందు సంప్రదించాలన్నారు. పైన తెలిపిన షాపులకు కేటిగిరిల వారీగా రెండేసి సాల్వెన్సీలు సంబంధిత వేలం తేదీకి 3 రోజులు ముందుగా తీసుకొని రెవిన్యూ విభాగము నందు దాఖలు పరిచి వేలంలో పాల్గొనాలన్నారు.

నాటు సారా కట్టడికి సహకరించండి

విశాలాంధ్ర - జియ్యమ్మవలస : మండలంలో నాటుసారా తయారీ,రవాణా అమ్మకాలు కట్టడికి ప్రతి గ్రామం సహకరించాలని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఎస్సై రాజశేఖర్ పిలుపునిచ్చారు శనివారం చిన మేరంగి గ్రామంలో ఆయన అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు నవోదయం 2.0 సందతరేగా గ్రామాలలో నాటు సార తయారీ పూర్తి స్థాయిలో అరికట్టగలిగామని అమ్మకాలు కూడా 90% కట్టడి చేశామని అన్నారు ఇదంతా గ్రామంలో ఉన్న యువత మహిళలు సహకారంతోనే చేయగలిగామని వారి సహకారం మరువ లేమని అన్నారు అంతేకాకుండా ఈ నాటు సారా సమూలంగా నిర్మూలించడమే ప్రస్తుత ప్రభుత్వ ధ్యేయమని అందులో భాగంగానే మీ సహాయ సహకారాలతో మరింత క ృషిచేసి విజయం దిశగా ఉన్నామని అన్నారు. అయితే అక్కడున్న ప్రజల ఉద్దేశించి మాట్లాడిన ఆయన నాటుసారా వలన కలిగే అనర్థాలను వివరించారు.

80 కిలోల గంజాయి పట్టివేత నలుగురి అరెస్టు

విశాలాంధ్ర- జి.మాడుగుల : మండలం మీదుగా మైదాన ప్రాంతానికి తరలిస్తున్న 80కిలోల గంజాయి పట్టుబడినట్లు స్థానిక ఎస్ఐ షణ్ముఖరావు తెలిపారు. అతని అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. శనివారం తన సిబ్బందితో ఈదులబయలు సెంటర్లో వాహనాలు తనిఖీలు చేపడుతున్న సమయంలో అటు నుంచి వస్తున్న కారు వాహనాన్ని తనిఖీ చేయగా ఈ గంజాయి పట్టుబడిందన్నారు. గంజాయి తరలిస్తున్న పెందుర్తికి చెందిన ఇద్దరు, జి.మాడుగులకు చెందిన ఇద్దరితో కలిపి నలుగురి నిందితులకు అరెస్టు చేసి రిమాండ్ తరలించమని ఎస్ఐ చెప్పారు. కారు, మూడు సెల్ఫోన్లను సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులలో మంచి మార్పునకు ఇంటర్మీడియట్ దశ సువర్ణవకాశం

పీసా కమిటీ మండల అధ్యక్షుడు రామకృష్ణ

విశాలాంధ్ర - చింతపల్లి : విద్యార్థులలో మంచి మార్పుకు ఇంటర్మీడియట్ దశ ఒక సువర్ణ అవకాశమని పీసా కమిటీ మండల అధ్యక్షుడు దూరి రామకృష్ణ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను పీసా కమిటీ ఉపాధ్యక్షులు, కార్యదర్శులతో కలసి శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ముందుగా కళాశాల ప్రధానాచార్యుడు గోవింద్, ఇతర అధ్యాపకులతో సమావేశం అయ్యారు. అనంతరం విద్యార్థులతో సమావేశమైన ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థి దశలో ప్రతి ఒక్కరూ విద్యపై శ్రద్ధ కనబరిచి మంచి మార్గంలో విద్యనభ్యసించాలన్నారు. విద్య ద్వారానే సమాజంలో మంచి మార్పు వస్తుందన్నారు. విద్యార్థి దశలో మంచిగా చదువుకుంటే ఉన్నత స్థానాలలో ఉండవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ ఇతరులకు మంచి మార్గదర్శకులుగా ఉండాలన్నారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులు అనే భేదం లేకుండా గురువులను గౌరవించుకోవలసిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఆ స్థాయిలోనే ఉన్నప్పటికీ విద్యార్థులు మరింత ఉన్నత స్థాయిలకు తీసుకువెళ్లే అవకాశం ఉపాధ్యాయులు, అధ్యాపకులకు మాత్రమే ఉందన్నారు. వారు చెప్పే ప్రతి పాఠం విద్యార్థులకు విలువైన సమాచారమే అని విద్యార్థులు గుర్తుంచుకోవాలన్నారు. రాబోయేది పరీక్షకాలం కాబట్టి గురువులు బోధించిన పాఠ్యాంశాలను విద్యార్థులు క్రమశిక్షణతో మరోమారు మననం చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు చౌడుపల్లి పంచాయతీ వార్డు సభ్యుడు, పిసా కమిటీ ఉపాధ్యక్షుడు కరుణానిధి, పీసా కమిటీ కార్యదర్శులు మామిడి రామారావు, గెమ్మెల అప్పలస్వామి, గెమ్మెల అప్పారావు, గెమ్మెల భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

అభ్యుదయం సైకిల్ యాత్రపై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర - సీతానగరం : పాయకరావుపేట నుండి ఇచ్చాపురం వరకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలన కొరకు విస్త ృతంగా అవగాహన కల్పించడానికి కోసం అభ్యుదయ సైకిల్ యాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సబ్ డివిజన్ ఏఎస్పీ మనీషా రెడ్డి తెలిపారు. శనివారంనాడు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. గత నెల 12నుండి ఈనెల 29వరకు సైకిల్ యాత్ర ఉత్తరాంధ్రలో కొనసాగుతుందన్నారు. సీతానగరం మండలంలో జరిగిన అభ్యుదయ సైకిల్ యాత్ర ర్యాలీలో ఆమె ముందుగా పాల్గొని అనంతరం జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలను ప్రజలకు వివరించాలనే సంకల్పంతో విశాఖపట్నం రేంజ్ పరిధిలో "అభ్యుదయం సైకిలు యాత్ర" పేరుతో సుమారు 1000 కిలోమీటర్ల పరిధిలో పాయకరావుపేట నుండి ఇచ్చాపురం వరకు నిర్వహించేందుకు ఒక బ ృహత్తర కార్యక్రమాన్ని విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టీ మార్గదర్శకత్వంలో, పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డిఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. శనివారం సీతానగరం మండలంలోని పలు గ్రామాల మీదగా ఈయాత్ర నిర్వహించడం జరిగిందన్నారు. నినాదాలు చేస్తూ జరుగుతున్న ఈయాత్రకు అన్ని గ్రామాల్లో స్పందన లభిస్తుందన్నారు. సమాజంలో మార్పు కోసం ఒక ద ృఢ సంకల్పంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఈకార్యక్రమం ద్వారా జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లా గా మార్చే ప్రక్రియలో అనేక అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో, కళాశాలలో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి విద్యార్థులను సన్మార్గంలో ఉంచే విధంగా చేయాలని కోరారు. సీతానగరం మండలంలోని పెద అంకలాములో ప్రారంభమైన యాత్ర జోగింపేట మీదుగా మరిపివలస వరకు వాయిద్యాలు, డిజెతో కోలాటంతలతో సిబ్బంది విశేష జనసందోహంతో కరపత్రాలు పంచుతూ, ప్లకార్డులు చూపిస్తూ, డ్రగ్స్ పై నినాదాలు చేస్తూ, మత్తు పదార్థాల వలన కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తూ ముందుకుసాగినట్లు తెలిపారు. విద్యార్థులు, యువత ర్యాలీతో పాటు నడుస్తూ మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా జరుగుతున్న యాత్రకు సంఘీభావం తెలిపారు. ఈకార్యక్రమంలోపార్వతీపురం రూరల్ సిఐ రంగనాథం, ఎంపిడిఓ ఎం ఎల్ ఎన్ ప్రసాద్, తహశీల్దార్ ప్రసన్న కుమార్, సీతానగరం ఎస్సై రాజేష్, బలిజిపేట ఎస్సై సింహాచలం ఏఎస్ఐ లక్ష్మణరావు, హెచ్ ఎం ఇళ్ల ప్రసన్న లక్ష్మి, ఎంఈఓలు సూరిదేముడు, వెంకటరమణలు టీడీపీ నేతలు సాల హరిగోపాల్, దామినేని భానుప్రసాద్, పెంట సత్యంనాయుడు,రౌతు వేణు గోపాల నాయుడు, తేరేజమ్మగరికయ్య, కె.అరవింద్ కుమార్ ,సబ్బాన శ్రీనివాసరావు, బుడితి శ్రీనివాసరావు, ఇజ్జాడ రాంబాబు, సత్యనారాయణ, బుడితి గోపాలక ృష?, తదితరులతోపాటు పోలీస్ సిబ్బంది, ఈగల్ సిబ్బంది, స్థానిక మండల నాయకులు, యువత, విద్యార్థులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

పాఠశాలల్లో ప్రతీ శనివారం హ్యాపీడే

జిల్లా కలెక్టర్ డా ఎన్. ప్రభాకర రెడ్డి

విశాలాంధ్ర - సీతానగరం : విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య మరింత అనుబంధాన్ని పెంచడానికి, భయాన్ని తొలగించడానికి ఒక వినూత్న కార్యక్రమమే మన్యం దాన్స్ ని, దీనివలన విద్యార్థులలో మానసిక ఉల్లాసం కలుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్. ప్రభాకర రెడ్డి అన్నారు. శనివారం నాడు మండలంలోని జోగంపేట గ్రామంలో గల మూడు విద్యాసంస్థల విద్యార్థినీ విద్యార్థులతో హ్యాపీ డే కార్యక్రమాన్ని నిర్వహించారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులలో మానసిక ఉల్లాసం, శారీరక ఆరోగ్యం మరియు నైపుణ్యాల అభివ ృద్ధిని లక్ష్యంగా చేసుకుని ప్రతిశనివారం ఉదయం 'హ్యాపీ డే' కార్యక్రమాన్ని నిర్వహించాలని, పిల్లలు, ఉపాధ్యాయుల మధ్య అనుబంధం తద్వారా మంచి ఆరోగ్యం లభిస్తుందని తెలిపారు. దీనికి మన్యం దాన్స్' కార్యక్రమం అని పేరు పెట్టినట్లు చెబుతూ,దీనిద్వారా విద్యార్థులలో న ృత్యం, వ్యాయామం ద్వారా విద్యార్థులలో రోగ నిరోధక శక్తిని మెరుగుపరచడం, ?చురుకుదనం విద్యార్థులు ఉల్లాసంగా, చురుకుగా ఉంటూ, పాఠశాల కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనేలా చేయడం, బిడియం, భయం పోగొట్టి, నైపుణ్యాలు పెరిగేలా ప్రోత్సహించడమే లక్ష్యం అన్నారు.'ఆడుతూ పాడుతూ సంతోషంగా' గడిపేలా చేసి, పాఠశాల వాతావరణం హ్యాపీ ప్లేస్గా అనిపించేలా చూడటమే కార్యక్రమం ఉద్దేశమన్నారు. ఈకార్యక్రమం ద్వారా ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి సంతోషంగా గడపడం వల్ల వారి మధ్య అనుబంధం మరింత బలపడుతుందన్నారు. ప్రతి శనివారం ఉదయం ప్రేయర్ సమయంలో ఈ

'మన్యం దాన్స్' కార్యక్రమం కొనసాగుతుందని, విద్యార్థులు, ఉపాధ్యాయులు దీనిని విజయవంతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ యశ్వంత్ కుమార్ రెడ్డి, తహశీల్దార్ ప్రసన్న కుమార్, ఎంపిడిఓ ప్రసాద్, ఎంఈఓలు సూరిదేముడు,వెంకటరమణలు, మూడు పాఠశాలల ప్రిన్సిపాళ్ళు రాజారావు, ఈశ్వరరావు ధర్మరాజు,సంధ్య, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మినాయిని లక్ష్మణరావు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ మండల స్థాయిఅధికారులతో విద్యార్థులు ఈకార్యక్రమంలో చాలా ఉత్సాహంగా పాల్గొని చాలాఆనందాన్ని వ్యక్తం చేశారు. దీనివలన తమలో చురుకుదనం వచ్చి బాగా చదువుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. మానసికంగా శారీరకముగా ఆరోగ్యంగా ఉండేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని విద్యార్థినీ విద్యార్థులు తెలిపారు.

రైతాంగానికి హాని కలిగించే విత్తన బిల్లును ఉపసంహరించాలి

అభ్యుదయ రైతు ఖండాపు ప్రసాదరావు విజ్ఞప్తి

విశాలాంధ్ర - పాలకొండ : రైతాంగానికి హాని కలిగించే 2025 ముసాయిదా విత్తన బిల్లును ఉపసంహరించుకోవాలని అభ్యుదయ రైతు ఖండాపు ప్రసాదరావు అన్నారు శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ డిసెంబర్ 8వ తేదీన ముసాయిదా కాపీలను రైతులు నాయకులు రైతు సంఘాల వారు ఆ బిల్లు కాగితాలను తగలబెట్టాలని పిలుపునిచ్చారు ఈ ముసాయిదా బిల్లు బహుళ జాతి బడా కంపెనీలకు వరంగా మారుతుందని అన్నారు మన సంప్రదాయ జన్యువులను స్వేచగా వినియోగించుకోవడానికి బహుళ జాతి కంపెనీలకు అవకాశం ఇచ్చిందని అన్నారు దీనివలన మన దేశం సాంప్రదాయ జన్యువులపై అదుపు కోల్పోతుందని వాటి ఉనికి కూడా కష్టమేనని ఆవేదన వ్యక్తం చేశారు కేంద్రీక ృత విధానం ఏదైనా ఒక బహుళ జాతి కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం ద్వారా గుర్తింపు పొందితే ఆ కంపెనీ అన్ని రాష్ట్రాలలోనూ స్వేఛగా విత్తనాలను అమ్ముకునే విధంగా అవకాశం ఉంటుందని దీని కారణంగా రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని స్పష్టం చేశారు ఈ చట్టాన్ని అమలు చేస్తే రాష్ట్ర ప్రభుత్వాల హక్కులు అడుగు అంటి కేంద్ర పెత్తనమే అధికమవుతుందని అన్నారు నకిలీ విత్తనాలు గురించి గానీ నకిలీ విత్తనాలు సరఫరా చేసే వారిపై ఈ ముసాయిదా బిల్లులో లేవని పేర్కొన్నారు దీంతో పుట్టగొడుగుల్లా నకిలీ విత్తనాలు ఉత్పత్తి అవుతాయని అన్నారు. బహుళ జాతి కంపెనీల ఆధ్వర్యంలో వ్యవసాయ రంగం పూర్తిగా వెళ్ళి పోతుందని అన్నారు మన రైతు ప్రయోజనాలను హక్కులను ఈ చట్టం దెబ్బతీసే విధంగా ఈ బిల్లు ఉందని దీనిని అందరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు ఈ బిల్లు దేశ రైతాంగం తిరస్కరించాలని ఆల్ ఇండియా కిసాన్ సంఘం ఈనెల 8న 2025 ముసాయిదాల బిల్లును తగలబెట్టాలని పిలుపు నిచ్చిందని అన్నారు ఈ పిలుపుమేరకు రైతులంతా ఏకమై పాలుపంచుకొని తీవ్రస్థాయిలో ఈ బిల్లును వ్యతిరేకించి యావత్ రైతాంగ శ్రేయస్సు కోసం కాపీలను తగలబెట్టి ప్రభుత్వానికి గట్టిగా బుద్ధి చెప్పే విధంగా వ్యతిరేకించాలని తెలిపారు.

నీటి ట్యాంకు నిర్మాణ పనులు చేపట్టక పోవడంలో ఆంతర్యమేమి

విశాలాంధ్ర - చింతపల్లి : జిల్లా పరిషత్ నిధులు పది లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన నీటి ట్యాంకు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి నేటికీ నెల రోజులు కావస్తున్నా, ఇంత వరకు పనులు ప్రారంభించక పోవడానికి కారణమేమిటో సంబంధిత అధికారులు సమాధానం చెప్పాలని టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనందరావు, అరకు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం అన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సేవా ఈశ్వరమ్మ, చిందాడ అప్పారావు, కిముడు కృష్ణమూర్తి లతో కలసి శనివారం వారు మాట్లాడుతూ పది లక్షల రూపాయల జిల్లా పరిషత్ నిధులతో గ్రామీణ నీటిపారుదల శాఖ అధికారుల ఆధ్వర్యంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, వైసీపీ నాయకులు, సాడీ పేట వాసుల సాక్షిగా గత నెల ఏడవ తారీఖున స్థానిక జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య చేతుల మీదుగా త్రాగునీటి ట్యాంకు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన విషయం పాఠకులకు తెలిసిందే అన్నారు. ఆ శంకుస్థాపన జరిగి నేటికీ నెల కావస్తున్నా, ట్యాంకు నిర్మాణ పనులు ప్రారంభం కాకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. శంకుస్థాపన సమయంలో ట్యాంకు నిర్మాణ పనులు పదిహేను రోజులలో పూర్తి చేసి సాడీ పేట వాసులకు త్రాగునీరు అందిస్తామన్న గుత్తేదారుల మాటలు ఎందుకు కార్యరూపం దాల్చలేదని వారు ప్రశ్నించారు. ఇతర గ్రామానికి చెందిన వ్యక్తి సంత మార్కెట్ లో ఉపాధి పొందే పాకను హడావుడిగా తొలగించి నీటి ట్యాంక్ నిర్మాణానికి ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, వైసీపీ నాయకులు, పంచాయతీ పాలక వర్గం చేత కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేయించిన అధికారులు, నెల రోజులు కావస్తున్నా పనులు ప్రారంభించక పోవడానికి గల కారణం ఏమిటో సమాధానం చెప్పాలన్నారు. నెల రోజులుగా పనులు ప్రారంభించని గుత్తేదారు నిర్మాణ పనులను ఎన్ని రోజులలో పూర్తి చేయగలరని వారు ప్రశ్నించారు. నాడు వైసీపీ ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించినా, నేడు కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనులలో భాగంగా నిధులు మంజూరు చేస్తుంటే శంకుస్థాపనలు చేసి నిర్మాణ పనులను విస్మరించడం అధికారులకు తగునా అని ఈ సందర్భంగా వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి శంకు స్థాపన చేసిన అభివృద్ధి కార్యక్రమాలను, సాడీ పేట వాసుల సౌకర్యార్థం స్థానిక సంత మార్కెట్లో శంకుస్థాపన చేసిన నీటి ట్యాంక్ నిర్మాణ పనులను వెంటనే మొదలు పెట్టి త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేసి స్థానిక సంత బయలు, సాడీ పేట వాసులకు త్రాగునీరు అందించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.